[illegible]

బక్కా వేంకట నారసింహాకవిచే ప్రణీతంబైన

కుమారీ శతకము.

(టీకాతాత్పర్య సహిత

పబ్లిషర్సు:

మారుతీరాం అండ్ కో

బుక్కు-సెల్లర్సు, పబ్లిషర్సు అండ్ స్టేషనర్సు,

బెజవాడ

1924.



 [వెల 0-2-6.

మావద్ద వెలకు దొరకునవి

అటెండెన్సులు, అడ్మిషన్ రిజష్టర్లు, టీచరు అటెండెన్సు, ప్రోగ్రెసు కాండక్టు రిజష్టర్లు, తోటపని రిజష్టర్లు, అడ్మిషన్ ఫారములు, అన్నికంపెనీల వాచకములు, హిందూదేశ చరిత్రలు, భూగోళములు, లెక్కల పుస్తకములు, ఆరోగ్యబోధినీలు, కాపీ పుస్తకములు, యక్సరసైజు పుస్తకములు, డ్రాయింగు పుస్తకములు, వాచకములపైజన గ్లేజు కాగితములమీద చక్కగ అచ్చువేసిన అన్నిరకముల అర్థములతోనున్న శతకములు, నాటకములు, నవలలు, ప్రబంధములు, హరికథలు, భారతములు, భాగవతములు, రామాయణములు, వైద్యగ్రంథములు, జ్యోతిష గ్రంథములు, పురాణములు, యితిహాసములు, హాస్యరస గ్రంథములు, అన్ని కంపెనీల స్కూలుపుస్తకములు, యింగ్లీషు తెలుగువి మావద్ద కలవు. కోరువారికి మా కేటలాగు పంపుదుము. వలయువారు యిక్రింద అడ్రసులలో దేనికి వ్రాసినను వి. పి. గా పంపబడును.

మారుతీరాం అండ్ కో, బెజవాడ.

శాఖ—సుందరరాం అండ్ కో, బెజవాడ.



కుమారీశతకము

(స్త్రీలకు ప్రపంచసంసారమునందు ముఖ్యముగా [illegible] ధర్మములు గుర్తెఱింగి ప్రవర్తించినచో సుఖముగనుందురు సౌఖ్యముగలరు. కావున ఈ శతకము బాలికలకు మిగుల యుపయోగకరము.)



శ్రీ భూనీళా హైమవ
తీ భారతు లతుల సుభగతిగ న్నిచ్చు న్స
త్సౌభాగ్యము నీకొసఁగఁగ
లోభావింపరు ధర్మశీలలో కుమారీ.

టీక. ధర్మశీలా — మంచిపనులు చేయుటయందే బుద్ధిగలదానా, కుమారీ = బాలికామణీ (చిన్నపిల్లను బాలికామణీ, ... నము చేయుట మొదలుగాఁ దప్పుపనులు చేయుచుందురు; కాని పెరిగినకొలఁది సహవాసదోషములచేత నశించిపోవుచుందురు), నిన్ను, అతులసుభగతిగన్ = చాలామంచిగుణములు గలదానిగా (ఎన్నుచు) శ్రీ + భూ + నీళా + హైమవతీ + భారతులు = లక్ష్మి, భూమి, నీళ, పార్వతి, సరస్వతి దేవతారత్నములు, నీకు, సత్ + సౌభాగ్యము, (ఎన్నిజన్మములకైన చెడనట్టి) సమ

తా. భర్తకు నత్తమామలకును, ఉపచారములు చేయుట లో, సంతసపడునట్లు సంచరించుటమంచిపద్ధతి.

క. పెనిమిటివలదని చెప్పిన
పనియెన్నఁడు చేయరాదు ♦ బావల కెదుటన్
గనఁబడఁగరాదు, కోపము
మనమున నిడుకొనక యెపుడు ♦ మసలు కుమారీ. 5

టీ. పెనిమిటి=భర్త, వలదని=మానుమని, చెప్పినపని_ఆనతిచ్చినపని, ఎన్నడు=ఎప్పుడును, చేయరాదు, బావలకున్ +ఎదుటన్+కనఁబడఁగరాదు=మగని యన్నలకంటికి కనబడగూడదు కోపమును, మనమున=హృదయమున, ఎప్పుడు=ఏనాడును, ఇడుకొనక_నిలుపక, మసలు_సంచరింపుము.

తా. మగని కయిష్టమైనపని చేయకూడదు. బావగారియెదుటదిరుగకుము. కోపము నెల్లప్పుడు మఱచుచుండుము.

క. పరపురుషు లన్నదమ్ములు,
వరుడే దైవంబు తోడి ♦ పడుచులు, పదినెల్
మరదండ్రు నత్తమామలు
ధరఁదల్లియుఁదండ్రియనియు ♦ తలఁపు కుమారీ.

టీ. ధరన్=లోకమున పరపురుషులు=[భర్తకంటె]యితరులైనమగవారు, అన్నదమ్ములఁవంటివారు, వరుడే=పెనిమిటియే దైవము=యీశ్వరుడు, పదినెల్+మరదండ్రు = భర్తయొక్క అక్కచెల్లెండ్రు, తోడిపడుచులు_స్నేహితురాండ్రు, అత్తమామలు అత్తయు మామయు, తల్లియు దండ్రియు, అనియు తలఁపు=యూహింపుము.

తా. మగడే దైవముగను, ఇతర మగవాండ్రెల్లరు నన్నదమ్ములుగను, వదినెలు, మఱదండ్రును, స్నేహితురాండ్రును, అత్తమామలు తల్లిదండ్రులుగను భావించుట మేలు.

క. పదములపై చేయి వేయక
మదవతి పతిచెంత నిద్ర • మరగిన జేతుల్
గదలంగనీక కట్టుచు,
గదఁగొని శిక్షించు యముడు • కాంతకుమారీ 7

టీ. మదవతి [మదముగల] యోగూఢుదియైనను, పదములపై చేయి వేయక = పెనిమిటి కాళ్ళపై చేయి వేసి [పిసుకక] పతిచెంత = మగని ప్రక్కను. నిద్రమరగిన = నిదురించునలవాటుపడిన [యెడల] చేతుల్ = ఆ స్త్రీయొక్క] చేతులను కదలంగనీక = గట్టిగా కట్టుచు, యముడు, గదఁగొని = గదను చేతపట్టుకొని, శిక్షించును = బాధించును

తా. భర్త పాదములు పట్టి అతడు నిద్రించిన వెనుక నిద్రించక ముందుగనే నిదురించునాదాని చేతులు బిగియగట్టి యముడు గదతో దండించును.

క. తెచ్చిన తేకుండిన, నీ
కిచ్చిన, నీకున్న మగని • నెగ్గాడకుమీ,
యొచ్చెము నీపైఁ దేలును,
రచ్చలకామాటలెక్క • రవ్వ కుమారీ. 8

టీ. తెచ్చినన్ + తేకుండినన్ = [భర్త ఇంటిలోని కవసరమైన సామాను] తెచ్చినను, తేకపోయినను, నీకిచ్చినను, ఈకున్నను = [నీవు కోరినదియెల్ల] నీకిచ్చినను, ఈకున్నను మగని = భర్తను

ఎగాడకుమీ=నిందింపగూడదుసుమా, ఒచ్చెను=ఆ లోపము, నీపైన + తేలును=నీమీదనేపడును, మఱియు ఆవగాటు= భర్తనుదూషింపుచు పలికినమాటలు రచ్చ...=... [ఇతరమనుష్యులకు]ఎక్కునవి=తెలిసి, ... నుండును.

తా. భర్త, ఇంటిలోని కన్ని వస్తువులు తెచ్చినాసరే, తీసుకొ నిపోయినాసరే, నీవుకోరినవి నీకిచ్చినాసరే, యియ్యకపో యినాసరే, భర్తనుదూషింపగూడదు. కారణమేమనగలోకులు నిన్నేనిందింతురు. పదుగురు నిన్నవమానింతురు.

క. మఱదండ్రు వదినెలత్తలు
మఱదులు, బావలగోమాళ్ళు • మఱిపెద్దలు, రా
నుసవడిపీటలు. మంచము
లరుగులు దిగుచుండవలయు • నమ్మకుమారీ

టీ. మఱదండ్రు, వదినెలు, అత్తలు, మఱదులు, బావల గోమాళ్ళు=అత్తింటివంకవారెవరైనను, మఱి,యింకెవరైన, పెద్ద లు=పూజింపదగినవారు, రాగా=వచ్చినచో, ఉరవడిగా=వెంటనే పీటలు, మంచములు, అరుగులు, [ఎత్తైనచోటనుండిదైనను] దిగుచుండవలయు నమ్మ=క్రిందికిదిగి[వారినిగౌరవింపవలయునుసుమా]

తా. అత్తవారింటిసంబంధముగలవారెవరువచ్చినను యింకను పూజింపదగినయే పెద్దలువచ్చినను, ఎత్తుగానుండుచోట కూరు చుండియున్నచో, క్రిందికిదిగి, వారిని గౌరవింపవలయును.

క. నోరెత్తిమాటలాడకు,
మారాడకు కోపపడిన • మర్యాదలలో

గోరంత తప్పితిరుగకుమీ

మీరకుమీ యత్తపనులు ♦ మేలు కుమారీ 10

టీ. కోరెత్తిమాటలాడకుము=బిగ్గరగాపలుకకుము, మారాడినన్=ఎవ్వరైననెదిరించిన, కోపపడకుము మర్యాదలలో=[పెద్దలను యితరులను] గౌరవించుటలో, గోరంతయును=ఏకొంచెమును తప్పితిరుగకుము=లోపము రానీయకుము, అత్తపనులను=అత్తగారికి చేయునుపచారములనుమీఱకుము=ఏమఱియుండకుము, [ఇట్లు సంచరించుట నీకు] మేలు=మంచిది.

తా. నీవాడుమాట పరులకు వినబడనీయకుము. నిన్నెవ్వరైన నెదిరించిపలికినకోపగింపకుము, ఎవరినైనను మర్యాద సేయుటలో లోపము రానీయకుము. అత్తగారికిచేయునూడిగములలో నేమియు మఱువకుము. ఇదినీకు మేలుగలిగించును.

క పతిపరకాంతలతో సం

గతిజేసిన, నాదుపుణ్య ♦ గతి యిట్లనుచున్

మతిఁదలఁపగవలయు లేదా

బతిమాలఁగవలయుఁ, గలహ ♦ పడక, కుమారీ. 11

టీ. బాలికామణీ! పతి=భర్త, పరకాంతలతో=యితర స్త్రీలతో, సంగతి=స్నేహము, చేసిన, నాదుపుణ్యగతి=నేనుచేసినపుణ్యములఫలము ఇట్లు+అనుచున్=ఈవిధముగానాకుచుట్టినదని, మతిఁదలఁపవలయు=మనస్సును సమాధానపఱచుకొనవలయును, లేదా=లేకపోయిన, బతిమాలగవలయు=భర్తనా మార్గమునుండి మరలించుటకు] వేడుకొనవలయును [కాని] కలహపడకు=[మగనితో] పోరాటము పెట్టుకొనకుము

తా. మగడితర స్త్రీలతో చెలిమి చేయుచున్నచో ఆతని వాని నామార్గమునుండి మరలింపఁ బ్రయత్నింపవలెను. నాపుణ్యమిట్లున్నదని సమాధానపడి యూరకుండవలెను, గాని యుత్తరకై పోరాడకుము.

క. పతి పాపఁపుఁబని సెప్పిన
బతిమాలి మరల్పవలయుఁ • బతివినకున్నన్
హితమనుచు నాచరింపుము.
మతిఁగోపల సంశయంబు • మాని కుమారీ 12

టీ. బాలికామణీ! పతి=మగఁడు, పాపపుఁబని=చేయరాదనిపని, చెప్పిన=చేయుమనాజ్ఞ యిచ్చిన, బతిమాలి=, ప్రార్థించి మరల్పవలయు=అబుద్ధి మాన్పవలయును, [అప్పటికిని] పతివినకున్నన్=మగఁడు అంగీకరింపకున్నచో, హితమనుచున్=సరేయని, మతిఁగోపల=హృదయమున, సంశయంబు [కూడదేమోయను] వంక మాని=విడిచి, ఆచరింపుము=నెరవేర్పుము

తా. మగఁడు కూడని కార్యము చేయుట కాజ్ఞయిడిన బతిమాలి వానిబుద్ధి మరల్పింపుము, అతఁడువినడేని ఆకార్యము సేయుము, నీవుభీతిఁజెంద నక్కరలేదు.

క. తిట్టిన దిట్టక, కొట్టినఁ
గొట్టక కోపించెనేని • కోపింపక, నీ
పుట్టినయింటికిఁ బాదము
పెట్టినయింటికిని వన్నె • పెట్టుము మారీ. 13

టీ. తిట్టిన=[మగడివంక వారెవరైనను] తిట్టిన=తిట్టక, [మరల] తిట్టక [వారు] కొట్టిన [మరల] కొట్టక, కోపించెనేని=కోపపడి

నచో, కోపింపక=[మరల]కోపముచూపక, నీపుట్టినయింటికిన్=నిన్నుగన్నవారికి, నీపాదముపెట్టినయింటికిన్=నీ అత్తవారింటికిని, నన్నెపెట్టుము=కీర్తి సంపాదించుము.

తా. అత్తింటివారెవరెన్ని తిట్టినను, కొట్టినను, కోపము పడినను, మారుపలకక శాంతముతో మిన్నకుండినయెడల, పుట్టింటివారికిని, అత్తింటివారికినిగూడ కీర్తి సంపాదించినదానవగుదువు.

క. దబ్బరలాడకు, గదిమిన
బొబ్బలు పెట్టకుము మంచి ♦ బుద్ధిగలిగి, యెం
దెబ్బరికముఁ బూనక కడు
గొబ్బునఁ జిత్తమునవానిఁ ♦ గూర్పు కుమారీ. 14

టీ. చిన్నదానా! దబ్బరలాడకు=కల్లలుపలుకకు, గదిమిన=ఎవ్వరైననిన్ను అదలించిన, బొబ్బలుపెట్టకుము=కేకలువేయకుము, మంచిబుద్ధిగలిగి=చెడుమార్గములకుబోవక, ఎందు=ఏపనయందును, ఎబ్బెరికముపూనక=అసహ్యపడక, కడుగొబ్బున=వడి వడిగా, వానిన్=ఆయాధర్మములను, చిత్తమునన్+కూర్పుము=నిశ్చలమనస్సుతో నెరవేర్పుము.

తా. బొంకులాడకు, ఎవరునిన్నేమన్నను నీసమాధానము వినఁబడనీకుము, ఏపనినైనను, అసహ్యపడక వెంట వెంటనే చేయుచుండుము.

క. పతిభుజియించిన పాత్రను
మెతుకొక్కటియైన భార్య ♦ మెసఁగుట కై తా
హితమూనకున్న నదియొక,
సతియే కడుఁబాపజాతి ♦ జగతిఁ గుమారీ. 15

టీ. కుమారీ! జగతి=లోకమున, పతి+భుజియించిన+పాత్ర నున=భర్త భోజనము చేసినవిస్తరియందు, మెతుకొక్కటియైన=ఒక్క మెతుకైనను, మెసవుట కై=తినుటకు, భార్య=ధర్మపత్ని, తాను హితమూనకున్న= ఇష్టపడకయున్నచో, అది=ఆభార్య ఒక సతియే = ఒకధర్మపత్నియా ? కానేరదు. ఆస్త్రీ, కడు=మిక్కిలి, పాపజాతి=దుర్మార్గురాండ్రలోనిది.

తా. భర్త భుజించి విడిచిన అన్నములో నేమాత్రమైనను తిననొల్లనిభార్య ధర్మపత్ని కానేరదు. అదిమిగులపాపాత్మురాలు.

క. జపములు గంగాయాత్రలు
తపములు నోములును దాన ♦ ధర్మంబులు, పు
ణ్యపురాణము, పతిభక్తికి,
నుపమింపను సాటిరాక ♦ యుండు గుమారీ. 16

టీ, జపములు=దేవతలను, మంత్రములను ఎల్లప్పుడుస్మరించుట, గంగాయాత్రలు=పుణ్యనదులలో మునుగుట,[దివ్యక్షేత్రములను చూచుట] తపములు=తపస్సులుచేయుట, నోములు=[ఉపవాసములుచేయుచు]వ్రతంబాచరించుట, దానధర్మంబులు=బీదలకు ధనమిచ్చుట, పుణ్యకార్యములనుసేయుట, పుణ్యపురాణము=మంచివారిచరిత్రల నాలకించుట [యివన్నియు) పతిభక్తికి+ఉపమింపను సాటిరావు=భర్తను సేవించుటతో పోల్చి చూడగా సమానము గానేరవు.

తా. జపములు, తపములు, దివ్యక్షేత్రముల సందర్శించుట మొదలగునవియెల్ల భర్తను సేవించుచుండు కార్యమునకంటె చాలతక్కువ పనులుసుమా!

క. యిరుగు పొరుగిండ్లకైనను
నరుడో కాక త్తగారొ, వదినయొ మామో
మఱదియొ, సెలవిడకుండగ
దరుణి స్వతంత్రించి పోవఁ దగదు కుమారీ. 17

టీ. ఇరుగు పొరుగిండ్లకైనను=తనయింటిప్రక్క నున్న యిండ్లకేయైనప్పటికిని, వరుఁడో=మగఁడో, కాక, అత్తగారో, వదినెయో, మామో=మామగారో, మఱదియొ-భర్తతమ్ముఁడో, సెలవిడకుండగ=అనుజ్ఞయీయకుండా, తరుణి=ఆడుది, స్వతంత్రించి=తనయిష్టము చొప్పున, పోవదగదు=వెళ్ళరాదు.

తా. ఇంటిలోనుండు యెవరియనుమతియు లేక యేస్త్రీయు తనయింటిప్రక్క యింటిలోనికైన నెట్టియవసరమందును స్వతంత్రించిపోరాదు.

క. కూతురు చెడుగైయుండిన,
మాతది తప్పన్నమాట మది నెఱుఁగుదుగా
నీతలిదండ్రులకు నప
ఖ్యాతులు రానీయఁగూడ దమ్మ కుమారీ. 18

టీ. కూతురు=కుమార్తె, చెడుగైయుండిన=దుర్మార్గురాలైనచో, తప్పు=అలోపము, మాతది=తల్లిది, అన్నమాట=అనులోకోక్తి, మదిన్=మనస్సున, ఎఱుఁగుదుగా=తెలియునుగదా, [కావున] నీతలిదండ్రులకున్, అపఖ్యాతి=అప్రతిష్ఠ రానీయకూడ దమ్మ=బాలికామణీ!

తా. కూతురు చెడ్డదైన, లోకులు తల్లిని నిందింతురుగావున నీవు నీ తల్లిదండ్రులను నిందింప జేయునట్లు సంచరింపవద్దు.

క. అమ్మలు రెండబ్బలు రెం
డిమ్మహి దిట్టించు కూతురెందుకు ♦ ధర, నా
ద్రిమ్మరి పుట్టక పోయిన
నిమ్మళమని యాంధ్రు జనులు ♦ నిజము కుమారీ. 19

టీ. ఇమ్మహిన్=ఈలోకమున, అమ్మలు రెండు+అబ్బలు రెండు=తలిదండ్రులను చెరి రెండుతిట్లు, తిట్టించు, కూతురు-ఎందుకు=[బ్రతికి] యేమిప్రయోజనము? ధర=భూమిలో, ఆద్రిమ్మరి=ఆదుష్టురాలు, పుట్టకపోయిన=జన్మించకుండాపోయినచో, నిమ్మళమని=శుభమని, జనులు+ఆంధ్రు=లోకులందరు, నిజము=[అది] సత్యమేసుమా. బాలికామణీ!

తా. తల్లిదండ్రుల నూరివారిచేత తిట్టించుచుండు దుష్టురాలైన ఆకూతురు, పుట్టుటయే వ్యర్థము; జీవించియుండుట మరెంత వ్యర్థము అని లోకులు చెప్పుకొనువిషయము నిజమే. కావున నట్లు సంచరింపకుము.

క. తన బావల పిల్లలయెడ
తన మఱదులందు ♦ దనయాడుపిల్లల కం
టెను మక్కువ యుండవలెఁ
వనితల కట్లైన ♦ వన్నెవచ్చుఁ గుమారీ! 20

టీ. బాలికామణీ! తనపిల్లలకంటెన్=తాను తనబిడ్డలయందు చూపు ప్రేమకంటెను, తన బావల పిల్లలయెడ, తన మఱదుల పిల్లలయెడ, తన నాథుని అన్నదమ్ముల పిల్లలయందు, [అధికముగా] మక్కువ=ప్రేమ, ఉండవలెన్, అట్లైన=అట్టియెడ, వనితలకున్=స్త్రీలకు, వన్నెవచ్చున్=పేరు కలుగును.

తా. తనపిల్లలకంటె, తోడికోడండ్రబిడ్డలనే, యెక్కుడధికమైనదయతో సాకుఆయిల్లాలికే యధిక ప్రతిష్ఠ లోకమునగలుగును

క. ధనహీనుఁడైనఁ, గడు దు
ర్జనుఁడైన, గురూపియైన ♦ జారుండైనన్
వినుపాపియైన నెప్పుడు,
తనపతియే తనకు ♦ దైవతంబు కుమారీ. 21

టీ. బాలికామణీవినుము ధనహీనుఁడైనన్ = పేదవాఁడైనను, కడు = మిక్కిలి, దుర్జనుఁడైన = దుర్మార్గుఁడైనను, కురూపియైన = చక్కనివాఁడుకాకపోయినను, జారుండైనను = ఇతరస్త్రీలఁ గలిమిచేయు వాఁడైనను, పాపియైనను = చెడ్డపనులు చేయువాఁడైనను, తనకు = స్త్రీకి-ఎప్పుడు, తనపతియే = (అట్టి) ఆ పెనిమిటియే, దైవతంబు = పరమేశ్వరుడు.

తా. మగఁడు పేదయైనను, ఘాతుకుఁడైనను, కోపవంతుఁడైనను, పరస్త్రీలోలుఁడైనను, మఱి పాపాత్ముఁడైనను, పతివ్రతయగుస్త్రీకి, ఆతఁడే దైవము. ఎల్లరునట్లు తలంపవలయును.

క. ధనవంతుఁడైన యప్పుడు
పెనిమిటిచిత్తంబెఱింగి ♦ పెండ్లాము మెలం
గును; లేమి మెలఁగ నేర్చిన
వనితకు లోకమున వన్నె ♦ వచ్చు కుమారీ. 22

టీ. లోకమునన్ = భూమియందు, ధనవంతుఁడైన యప్పుడు = (మగఁడు) డబ్బుగలవాఁడైన తఱిని, పెనిమిటి చిత్తంబు = భర్త యిష్టమును, ఎఱింగి = గుర్తించి, పెండ్లాము = భార్య, మెలంగును = (అనుకూలముగా) సంచరించును (కాని) లేమిన్ = భర్త పేదయైన

ప్పుడుకూడ, మెలంగనేర్చిన=(అట్లే) అనుకూలముగ నడువఁ జాలిన, వనితకు=స్త్రీకి వన్నెవచ్చును కీర్తిగలుగును (లేనిచోడఁ గలుగనేరదు)

తా॥ ధనమున్నప్పుడు మాత్రము పెనిమిటి కిష్టముగా సంచరించి నంతమాత్రమున స్త్రీలకుమంచి పేరురాదు. అతడు పేదయైనప్పుడుకూడ ఆమె అనుకూలముగా సంచరింపవలయును.

క. తలిదండ్రు లన్నదమ్ములు,
తులఁదూఁగఁగనిమ్ము పసిఁ ♦ డితోఁ నైనను, వా
రలయింట సతతముండుట,
వెలదికి మర్యాదగాదు ♦ వినవె కుమారీ. 23

టీ. కుమారీ వినుము, పసిఁడితో=బంగారముతో, తలిదండ్రులును అన్నదమ్ములును, తులఁదూఁగఁగనిమ్ము=త్రాసునందు, సమానముగా నుండనిమ్ము, అయినను=అట్టిసమయమునందును, సతతము=ఎల్లకాలము, వారలయింట ఆధనుకులైనపుట్టినవారింట ఉండుట, వెలదికి=ఆడుదానికి, మర్యాదగాదు-మంచిదికాదు.

తా. పుట్టినింటివారు కోటీశ్వరులైనను స్త్రీ యెల్లకాలము నందే యుండుటవలన గౌరవము చెడును.

క. కడుపారఁగూడుఁ గూరలు
దొడవులు వస్త్రములుఁ ♦ మిగుల దొరకిననుచు దా
వడితనముఁ బెనిమిటితోఁ,
నెడఁబాసి చరింపఁ ♦ గూడదెపుడు కుమారీ. 24

టీ. కడుపార=సంతృప్తికరముగా, కూడు=అన్నమును, గూరలును, దొడవులు=నగలు,వస్త్రములు=పుడుపులు,మిగుల=

–చిన యంత, గోరికపనుచు=అభిప్రాయము లేదని, (స్త్రీ) తాన్=తాను, వడితనమున=తొందరపాటు చేత, పెనిమిటితో=భర్తతోను, ఎడఁ + బాసి=ఉదాసీనముమాని. ఎపుడున్=ఏ సమయమునందైనను, చరింపఁగూడదు=నడుచుకొనరాదు.

తా. సంతృప్తికరము నన్నవస్త్రాదులు, గలుగక పోవుట చేత, ముందు వెనక లాలోచింపక స్త్రీలు భర్తల విడచి యుండఁ గూడదు.

క. పిల్లలఁ గనుఁ గొనఁ దలఁచిన
యిల్లాలు, గతాగతంబు లెఱుఁగక, దాఁగై,
యల్లరిఁ బెట్టినఁ దాఁ జెడు
నుల్లసములఁ బడును, కీడు నొందుఁ గుమారీ. 25

టీ. గతాగతంబు లెఱుఁగక=ముందు వెనుక లెంచక, పిల్లలఁ గనుఁ గొనఁ దలఁచిన యిల్లాలు=కనిపెంచ నేర్చిన స్త్రీ (అనఁగా కులము నుద్ధరించ నేర్చినయది) దాఁగై=గయ్యాళియై, అల్లరిఁ బెట్టిన=తన సంసారమునందలి లోపములను) బయటపడ వేసినయెడల, తాన్+చెడు = తానె పాడైపోవును. (నిందపాలయిపోవును) నుల్లసములఁబడును=పలువురనిందలకు పాలగును, కీడునొందున్=అపాయముగాంచును

తా. సంసారము పొందికతో గొనసాగించుకొనఁ దలఁచిన స్త్రీ తాను యింటిగుట్టు, గయ్యాళితనమున, పదుగురలో నికిఁ దెచ్చిన, తానె అల్లరిపాలై, చెడి అప్రతిష్ఠగాంచును.

క. పతికిఁ స్తకుమారుకు, స
న్మతిగాని ప్రయోజనంబు మానఁగ వలయున్,

హితమాచరింపవలయును,
బ్రతుకునకొకవంక లేక ♦ పరఁగు సుమారీ. 26

టీ. బాలికామణీ! పతికి + అత్తకు × మామకు, మగనికిని, అత్తమామలకును, సమ్మతిగాని=మనస్సున కనుకూలముగాని, ప్రయోజనంబు-ఎంతమంచి కార్యము నైనను, మానఁగవలయున్-చేయకూడదు, హితము=వారి కనుకూలమైన యేపనియైనను, ఆచరింపవలయు=చేయవలయును, ఇట్లాచరించినయెడల, బ్రతుకునకు=(నీ)జీవితమునకు, ఒకవంక=లోపమును, లేక, పరగును=ఒప్పియుండును.

తా. మగనికి, అత్తమామలకు నిష్టములేని యేపని సేయక, వారనుమతించిన పనులనే సేయుచుండినయెడ నీజన్మము ధన్యమగును. కళంకము లేని కీర్తి నీకు కలుగును

క. పోకిళ్ళు పోకపొందిక,
నాకులలో పిందెరీతి ♦ ననుకువగా, నెం
తో కలసి మెలసియుండిన,
లోకములోపలను దా ♦ వెలుంగు కుమారీ. 27

టీ. పొందిక=వినయముగలిగి, పోకిళ్ళుపోక=(అనవసరములగు) చెడుపనులలోఁ బ్రవేశింపక, అడకువగా=అణిగియుండి, ఆకులలోపిందెరీతి=ఆకులచాటుననుండియు లేనట్టుకనబడక యుండు పిందెలవలె, ఎంతో కలసి మెలసి యుండిన=మిక్కిలి భేదము లేక సంచరించిన, లోకములోపలను=మనుష్యసంఘములో, దాన్=ఆ(స్త్రీ), వెలుఁగు=కీర్తిగాంచు.

తా. చెడుపను లేమియు సేయక ఆకులచాటుపిందెవలె పెద్ద

చాటున తన కార్యములెల్ల నెరవేర్చుచు, నుండియు లేనట్టుల విన యముతో నడచుకొను నంగనకు లోకమున మంచిపేరు వచ్చును.

క. అత్తపయిన్ మఱదలిపయి,
నెత్తిన కోపమున, బిడ్డ ♦ నేడ్పించుటకై
మొత్తినఁ దన కేకీడగు
జిత్తములోఁ దీనిఁ జింత ♦ సేయుకుమారీ 28

టీ. కుమారీ! చిత్తములోన్=మనస్సులో, దీనిన్=యీ చెప్పబోవు సంగతిని, చింతసేయు=ఎల్లప్పుడును తలంచు చుండుము (అది యేదనగా) అత్తపయిన్, మఱదలిపయిన్=అత్తగారిఁట నెవరిపైనను, ఎత్తిన కోపమునన్=వచ్చిన కోపముచేత, బిడ్డను+ఏడ్పించుటకై+మొత్తిన (వారినేమియు ననజాలక) పిల్లలనే కొట్టి యేడ్పించసాగిన, నీకే కీడగు=(నీబిడ్డకు అపాయము గలుగుచో) నీకేకానిగదా (కాన కోపమును అణచివేయుము)

తా. ఎవరిపైన కోపము వచ్చినను, తమపిల్లలపై చూపువాడుక చేతగానితనముచేత స్త్రీలకుగలదు. అది తమకే అపాయకరమని తలంచి, కోపమును రానీయకుండుట మేలు.

క. మృతియైనను బ్రతుకైనను
పతితోడనె సతికిఁ జెల్లు ♦ పతిఁ బాసినయా
బ్రతుకొక బ్రతుకా జీవ
న్మృతిగాక వధూటికెన్న ♦ నిదియు గుమారీ! 29

టీ. సతికి=ఇల్లాలికి, మృతియైనను+బ్రతుకైనను=చావైనను, బ్రతుకైనను, (ఆమె చావదలంచినను, బ్రతుకఁదలంచినను,) పతితోడనే=మగని యిష్టానుసారముగనే, చెలున్=సలుపనగును-

(చావ నైనను స్త్రీ లకు స్వాతంత్ర్యము లేదు)పతిక=భర్తను,బా సిన=విడిచినచో, ఆ బ్రతుకు=(అట్టికాంతయొక్క)జీవితము, వధూ టికి=అంగనకు జీవన్మృతిగాక=బ్రతికియుండియు చచ్చినవిధముగా క, ఒక బ్రతుకా(కానేరదు)ఇదియు(మరువదగనిదియే)

తా. స్త్రీలుచావఁదలంచినను, బ్రతుకదలంచినను పతిమా టననుసరించియేగాని, వారియిష్టానుసారముగాదు. అటుగాక భ ర్తనువిడనాడి, జీవించియుండిన స్త్రీ, చచ్చినట్లు కాని, బ్రతికియున్న ట్లు కానేరదు దీనిని కుమారీ జ్ఞాపకముంచుకొనుము.

క మగని ప్రియ మబ్బెననుచును,
తెగనీలిగి యింటివారిఁ ♦ దిగఁద్రొక్కుచు దుం
డగురాలై తిరిగిన, సరి
మగువలలో నిది యెతప్పు ♦ నూటకుమారీ

టీ. మగని+ప్రియము+ అబ్బెననుచును = మగనియనురా ము గలిగెనని, తెగనీలిగి= మిగులనొఁగలెఱుంగక, ఇంటివారిఁది గఁద్రొక్కుచు=తక్కినవారినందర నిరాదరణ సేయుచు, దుండగు రాలై=దుర్మార్గురాలై, తిరిగిన(యెడ)ఇది యే=ఈపొగరుఁబోతు నడవడియే, సరిమగువలలో=తోడిస్త్రీలయందు, తప్పువగా టు=నిందలకు కారణమైయుండును.

తా. మగడు దయతోఁజూచుచున్నంతమాత్రమున, మైమఱ చి యొల్లరుఁ జులుకనగఁ జూచునెడ, సాటివారెల్ల నిరసించి నిం దింతురు.

క. జీవములు భర్త పదరా
జీవములని చి త్తమందుఁ ♦ జింతించిన ల

క్ష్మీవల్లభు చరణంబుల
సేవలతాంగులకు నెమ్మిఁ • జేయుఁగుమారీ! 31

టీ. జీవములు=తనయొక్క-ప్రాణములు, భర్తృపదరా జీవములు+అని=మగనియడుగుఁదాటఁలేదని (అనగా) తన బ్రతుకునకు మూలము ప్రియు పాదపద్మములు పూజించుటయే యని, చిత్తమందు=హృదయములో, చింతించిన=తలంచిన (నమ్మియుండిన) లక్ష్మీవల్లభు=శ్రీహరియొక్క. చరణంబుల=పాదములయొక్క, సేవ=కొలువు, లతాంగులకు=(అట్టి) పతివ్రతలకు, నెమ్మి+సేయు=ఇష్టముదీర్చును

తా. మగని యడుగు దాఁటక పూజించుటయే తాను జీవించుటకు ఫలమని నిశ్చయించెడు నంగనులకు, శ్రీ మహావిష్ణువు యొక్క చరణముల పూజించెనంతటి పుణ్యము లభించును(అనగా పతివ్రతలను,విష్ణువు తన ప్రియభక్తురాండ్రఁగా దలంచును)

క. కడుబుద్ధిగలిగి మెలఁగినఁ
బడతుక పుట్టింటివారు • పది వేలవరా
లిడుకంటెఁ గీర్తియగు ద
మ్మిడి లేకుండినను నేర్చి • మెలఁగు కుమారీ! 32

టీ. బాలకామణీ=స్త్రీ, కడుబుద్ధిగలిగి=మిక్కిలి తెలివిగలిగి, మెలఁగిన=సంచరించిన, బడతుకపుట్టింటివారు=ఆమెయొక్క తలిదండ్రులు మొదలగువారు, పదివేలవరాలిడువారికంటె=మిక్కిలియగు గొక్కము(దానధర్మాదుల) కుఖర్చు చేసినప్పటికంటె కీర్తియగు=అధికమగు యశము (పుట్టింటివారికి)కలుగును.(కావున)దమ్మిడి లేకుండినను=ఎంతపేదరికమునందైనను, నేర్చి-ధర్మము

వాల్ల గుర్తించి, మెలగ=నడుచుకొనుము.

తా. ఆపుది బుద్ధిమంతురాలైనచో, బుట్టింటివారి వేలకొలది రూప్యములు దానముచేసినదానికంటెు, నెక్కువయగు యశముపచ్చును. కావున పేదరాలవైనను అట్టియశము సంపాదించు విధము తెలిసిగి సంచరింపుము.

క. కడుపెద్దమూటదెచ్చినఁ
జెడుగైవర్తించెనేని ♦ జిరతరచింతం
బడుదురు తలిదండ్రులుం దోఁ
బడుచులు సోదరులునింద ♦ బడుచుఁ గుమారీ! 33

టీ. (పైవిధముగఁగాక) స్త్రీ, చెడుగైవర్తించెనేని=దుర్వర్తనగలదైయుండినయెడల, కడు=విస్తారముగా, పెద్దమూటదెచ్చిన=ధనమునలుగునట్లుచేసినప్పటికి, తలిదండ్రులు తోఁబడుచులు, అక్కచెల్లెండ్రు, సోదరులు=అన్నదమ్ములు, (పుట్టింటివారందరు) నిందన్ + పడుచున్=అవమానమునందుమునిఁగి, చిరతర=విస్తారమైన, చింతం=దుఃఖమునందు, బడుదురు=మునిగిఁపోవుదురు.

తా. పైవిధమునగాక, కాంత. దుర్మార్గురాలైనచో, ఎన్నివిధములైనసంపదలు, తలిదండ్రులు మొదలగువారికిగలిగినను, నిందలపాలై దుఃఖమున, గృశించిపోవుదురు.

క. పుట్టింటివారినీచత
బెట్టకు, మత్తింటివారు ♦ బెట్టెడిబాధల్
పుట్టింటఁ దెలియనీయకు
రట్టడి చెలియందురదియె ♦ రవ్వకుమారీ

టీ. కుమారీ పుట్టింటివారి-తలిదండ్రాదులను, నీచతన్-చుల

కడనమువాలు, బెట్టుకుము—సేయకుము, అత్తింటివారు—భర్త
మొదలగు, పెట్టెడిశాపిల్=గలుగజే దుష్టములను, పుట్టింటం
దెలియసేయకుము=గుట్టకు రానీయకుము(అట్లుగానిచో, రట్టుసే
చెలియందురు=[లోకులునిను] అల్లరిదానవందురు, ఇదియొరవ్వ=
నిందయనగా నిట్టిదియేసుమా.

తా. పుట్టినయింటివారికి తెలియసేయకుము అత్తింటిబాధల మరుగుపరపుము. లేనియెడల గయ్యాళిఅనుపేరు, వికేవచ్చును.

క. తనకెంత మేలు చేసిన,
మనమునకింపైనపనుల ♦ మసలిన దాసీ
జనితలకెన్నటికైనను
జనవిచ్చి మెలంగరాదు ♦ జగతిం గుమారీ! 53

టీ. తనకెంత మేలు చేసినను=తన కెట్టియుపచారములాచరించినను, మనమునకు=తనమనస్సునకు, ఇంపైన+పనుల+మసలిన=సంతోషకరమైన పనులు చేసినప్పటికిని, జగతిన్=ప్రపంచములో, దాసీవనితలకు=ఊడిగము చేయు స్త్రీలకు, ఎన్నటికైనను చనవిచ్చి=స్వతంత్రమిచ్చి. మెలంగరాదు=ప్రవర్తింప కూడదు.

తా. తనకెట్టియుపకారములు చేసినను, తనయిష్టమువచ్చినట్లుతిరుగుచున్నను, ఊడిగపువాండ్రకు ఇంటిపెత్తనమిచ్చి యూరకుండుటహానికరము

క. కులదేవతలకుం బెట్టిన
పాలుపున తనయింటియాడు ♦ బొట్టెల కెల్లా
దగుమాత్ర మొసంగకుండినం
గలతవోడముదానమేలు ♦ గాదుగుమారీ! 36

టీ. కులదేవతలకు=ఇష్టదైవములకు, పెట్టినపాలుపుస=నివేద
నచేయుమాదిరిగా, తనయింటి ఆడపడుచులకెల్లన్ =తనవదినె
మరదళ్ళ కందరకు, కలమాత్రము=ఉన్నంతలో వారికితగినట్లు, ఒ
సగకుండిన=ఈయక పోయిన, కలత=పోరు, వొడమున్=కలు
గును, దానమేలుగాదు=అందువలనల్లరి అగును.

తా. తనవదినె మఱదండ్రను, కులదేవతలతో సమముగాచూ
చుచుండవలయును, ఉన్నంతలో వారికేదేనియిడవలయును. లేని
చో వారు పోరుదురు. అంతసంసారముగుట్టు చెడును

క. బద్ధకము, సంజనిద్దుర,
వద్దుసుమీ దద్దిరంబు ♦ వచ్చునుదానన్
గద్దింతురింటి వారలు
ముద్దందురు తోటివారు ♦ ముద్దుకుమారీ! 37

టీ. ముద్దుకుమారీ=చక్కని చిన్నదానా! బద్ధకము=ఏమఱి
యుండుటయు, సంజనిద్దుర=సంధ్యాసమయముల నిద్రపోవుట
యు, వద్దుసుమీ,=కూడదుసుమీ, దానన్=పాలుమాలినను, సం
ధ్యల నిద్దురపోయినను, ఇంటివారలు=ఇంటిలోనుండు పెద్దలు, గ
ద్దింతురు=కోపపడుదురు, తోడివారు=తన యీడువారు, ము
ద్దందురు=బండఅందురు.

తా. మాలుగుబోతు తనము, సంధ్యవేళలయందు నిద్ర
జెందుటయు పనికిరావు. అట్టిసోమరిపోతు అనువారి నందరురోత
పడుదురు

క. ఇంటఁగలగుట్టు నీపొరు
గింటరవంతైన దెలుప ♦ నేగకుదానం

గింటన నడి నీవారలు
గెంటింతు రిల్లు వెడలఁ గినుకఁ గుమారీ! 38

టీ. కుమారీ! రవంతైనన్=ఏమాత్రమును, ఇంటిగుట్టు=సంసారమునందలి లోపాలోపములు, నీ పొరుగింటన్=నీ ప్రక్క యింటివారికిని, తెలుపన్=చెప్పుటకు పోకుము=పోవకుము, దానన్=అట్లు చేసిన, నీవారలు=అత్తింటివారలు, గాటునవడి=చికాకుపడి, కినుకన్=కోపముచేత, ఇల్లు వెడల=గృహము వెలపలికి, గెంటింతురు=పంపివేసెదరు.

తా. నీయింట మంచిచెడ్డ లేమాత్రం నీవలన బయలుపడిన ను, అత్తింటివారసహ్యపడి కోపముచేత, నిన్నింటిలోనుండి వెడల నడుపుదురు.

క. వేకువజామున మేల్కని
పైకి వెడలివచ్చి, పాచిపనిదీర్చవలెన్
లేకున్న దెల్లవారిన, 39
లోకులు నవ్వుదురు సభలలోనఁ గుమారీ!

టీ. వేకువజామున=వెందలకడ, మేల్కని=మేలుకువ దెచ్చుకొని, పైకి వెడలివచ్చి=ప్రక్క విడచి యీవలకువచ్చి, పాచిపని దీర్చవలెన్=ఊడ్చుట మొదలగు పనులు నెరవేర్చవలెను, లేకున్న=అటుగాక, నీవు మేల్కొనకుండనే, తెల్లవారిన, లోకులు=జనులు, సభలయందు=పదుగురు చేరినచోట్లనెల్ల, నవ్వుదురు=(నీపేరు చెప్పుకొని) మేలమాడుచు నిందింతురు.

తా. తెల్లవారకముందే మేలుకొని, పాచిపనులు చేసికొనుము. ఆలస్యముచేసి బద్ధకించితివేని, పదుగురు నవ్వుదురు.

క. ఇక్కడిదక్కడ నక్కడి
దిక్కడఁ జెప్పినను, వారి కిద్దఱికిఁ బగల్
పొక్కినఁ గల చేడియ ల
మ్మక్కయిడుమళ్ళమారి యంద్రు కుమారీ! 40

టీ. ఇక్కడిదక్కడఁ=ఈయమ్మ సంగతి ఆయమ్మతోను, అక్కడిదిక్కడఁ=ఆయమ్మ సంగతి ఈయమ్మతోను, చెప్పినను=(చాడి) చెప్పినయెడల, వారికిద్దరికిన్=ఆయమ్మకునీయమ్మకును బగల్=వైరములు, పొక్కినన్=పుట్టినయెడల, (నిన్ను) కలచేడియలు=ఉన్నఆడువారందరు అమ్మక్కా=ఆహాహా, (ఇది) ఇడుమళ్ళమారి=పోరాటములుపెట్టునదియని, అంద్రు=నిందింతురు.

తా. వారిమాటలు వీరితోను, వీరిమాటలు వారితోను, చెప్పిన. వారువీరు జగడమాడుచుందురుగదా అప్పుడట్టిస్త్రీని ఎల్లరు తగవులమారి అల్లరిపెట్టుదురు.

క. తలవాకిట నెల్లప్పుడు
నిలువఁగ రాదెప్పుడెంత నిద్రయైనన్
మెలకువ విడరాదుసుమీ
తలనడచుచు విప్పికొనుట తప్పుకుమారీ! 41

టీ. తలవాకిట=వీధిగుమ్మమునందు, ఎల్లప్పుడు=ఎట్టివేళనైనను, నిలువఁగరాదు=ఉండగూడదు, ఎప్పుడు+ఎంతనిద్రనైనన్=ఎప్పుడెంతగాఢముగా నిద్రపోవుచుండినను, మెలకువ విడరాదు సుమీ=మైమఱచి యుండగూడదు, తల=వెండ్రుకలను, నడచుచువిప్పికొనుట=పచారి చేయుచు ఊడదీయుట తప్పుసుమా కుమారీ

తా. [illegible] ... తలంపుమరచి

నిమ [illegible]

కం. [illegible]

[illegible] 21

టీ. [illegible]

వారికి + [illegible] =అను [illegible]

[illegible] =ఆ [illegible]

[illegible]టలేదుగదా! అటాచు=అని, [illegible] గుటకలు [illegible]గుట=

లోన చింతపడుట నేరముగా =కూ[illegible], తలంపవలయును,

తా. [illegible] కోరె[illegible] చే[illegible]నుండె - మ

నకు లేకపోయెనే యని [illegible] యోడవలయు.

కం. [illegible]

[illegible]

పు[illegible]

[illegible] 13

టీ. [illegible]

[illegible]

తీరదు [illegible] =పో[illegible]

సలాదు- =అ[illegible], [illegible]

గా=విచారించగా (సదియేగదా లోకవృత్తాంతము.)

తా. కష్టసుఖము లెల్లకాలము నొకేవిధము నుండవు. పౌర్ణమినాటిరాత్రి వెన్నెలవచ్చును. అమావాస్యనాటిరేయి చీకటులువచ్చుచుండును గదా. ఆరీతులను మార్పు మనకు వశము గాదు.

క. పొంతంబనిసేయక యెన్నఁడున్
పంతములు పలుకఁ బోకు ♦ ప్రాఙ్ముఖముగ నీ
దంతములు తోమకు, మే
కాంతంబులు బయలు బరుప ♦ కమ్మ కుమారీ 44

టీ. పొంత=యితరులతో పాటు పనిసేయక, ఎన్నఁడున్=ఏకాలమునందైనను, పంతంబులు=కఠినపలుకులు, పలుకఁబోకు=ఆడకుము; ప్రాఙ్ముఖముగ=తూర్పుముఖముగ, నీదంతంబులు=నీపండ్లు, తోమకుము. ఏకాంతంబులు=రహస్యములు, బయలుబఱుపకమ్మ=వెలఁబెట్టకుండుమమ్మ. కుమారీ.

తా. ఇతరులు పనిజేయుచుండ జూచుచుకూర్చుండరాదు కఠినమాటలతప్పు, తూర్పుముఖముగా పండ్లుతోమరాదు. రహస్యములు బయటబెట్టకుము.

క. నడకలలో నడుగుల
చప్పుడువినబడకుండ వలయు ♦ భువిగుంటలరం క
స్పడరాదు మడమ నొక్కులఁ
బడఁతుల మర్యాద లెఱింగి ♦ బ్రతుకు కుమారీ 54

టీ. నడకలలోన్=నడచునప్పుడు, అడుగులచప్పుడు=పాదములు భూమిమీద మోపేనప్పటి ధ్వని వినబడకుండవలయు=(యితరుల) చెవింబడకూడదు, మడమనొక్కులన్=మడమభూమిపైఅని

నప్పుడు గలిగెడు నొక్కులవేన, భువి=నేలపైన, గుంటలు కనబడ రాదు. పడతుల మర్యాదలు=ఆడువారుండవలయు విధములన్నియు, ఎఱిఁగి=తెలిసి, బ్రతుకుము.

తా. చప్పుడగునటులాడువారు నడువకూడదు. నేలపైగుంటలు బడునట్లు మడమలు గట్టిగా నానకూడదు. తమ మర్యాదలు తామే కాపాడుకొనునట్లు సంచరింపవలయును.

క. నవ్వంగరాదు పలుమరు
నవ్విన, జిఱునవ్వుగాని ♦ నగరాదెపుడున్
గవ్వలవలె దంతంబులు
జవ్వనఁ గానంగఁబడెడి ♦ జాడ కుమారీ 46

టీ. నవ్విన(ఎప్పుడయిన నవ్వవలసి నవ్వినను) చిఱునవ్వుగాని, చిన్ననవ్వేనవ్వవలెగాని పలుమరు=మాటిమాటికి నవ్వంగరాదు=నవ్వగూడదు. (మరియు) ఎపుడున్=ఎల్లచో, దంతంబులు=పన్నులు, గవ్వలవలె, జవ్వన గానంగబడెడి=చప్పునగనపడు, జాడను=లాగున నగరాదు=నవ్వరాదు.

తా. మాటిమాటికి నవ్వగూడదు. నవ్వినను చిఱునవ్వే నవ్వవలయును. పళ్లన్నియు బయటపడులాగున వెకిలితనముగా నవ్వగూడదు.

క. తొడవులు మిక్కిలి గలిగినఁ
గడు ప్రేమన్ మగడు మిగుల ♦ గారామిడినన్
పడతుక పసుపుం గుంకుమ
గడియైనను విడువరాదు ♦ గాదె కుమారీ, 47

టీ. బాలికా [illegible] రు=[illegible]=వా[illegible]. గలి
గిన=శీర్[illegible] [illegible]
[illegible]
వి[illegible]
తన[illegible]
లదు, [illegible]

తా. [illegible]
[illegible]
దుట [illegible].

క. చె[illegible],
గుడిసే[illegible]
[illegible]
[illegible] 48

టీ. చె[illegible]
చా[illegible]
[illegible]
చలిమిచేయరాదు. [illegible]
చిపట్టినగల స్త్రీ [illegible]
[illegible]

తా. సా[illegible] [illegible]దూ[illegible] యె[illegible]నే
ది యుమాటాడు[illegible]తప్పు. [illegible]ముగా[illegible] పాదపూజచేసిన
ప్రయోజనము గలదు

క. విసువకు పనిగలిగిన యెడ
గసరకు సేవకుల మిగులఁ • గాంతునితోడన్
రోసరోసపూనకు, మాడకు
మసత్యవచనంబు లెన్న • డైనకుమారీ. 49

టీ. పని గలిగినయెడ_(ఎక్కువగా) నింట పని యున్నపుడు విసువకు_విసుకుకొందకు. సేవకుల=నౌకరులపైని గసరకు=కోపపడకు. కాంతునితోడన్_మగనియెడ, రోసరోసపూనకుము=రోసముదాల్పకుము. అసత్యవచనంబులు=లేనిపోనికల్పనపుమాటలు ఎన్నడైన=ఒక్కప్పుడైనను, ఆడకుము=పలుకకుము.

తా. కార్యావసరమున విసుగుకొనకుము. సేవకుల మిక్కిలి పీడింపకుము. మగనియెడ రోషము గలిగియుండకుము ఒక్క మాటైన నబద్ధము లాడకుము.

క. వేళాకోళంబులుఁ గ
య్యాళితనంబులును జగడ • మాడుటలును, గం
గాళీపోకలు, గొండెము
లాలోచించుటయుఁ గూడ • దమ్మకుమారీ. 50

టీ. వేళాకోళంబులు=ఎవరికైన పరిహాసము సేయుట. గయ్యాళితనంబులు=గడుసుతనములు, జగడమాడుటలు= పోట్లాడుచుండుట, గంగాళీపోకలు= వెలితితనపు నడవడికలు, కొండెములు—ఒకరిపై పితూరీలు, ఆలోచించుట_మరియొకరితో యోచించుట (ఇవన్నియు) కూడదమ్మ=దోషములు సుమా.

తా. ఎవ్వని పరిహాసము జేయరాదు. గడుసుదనమున నెవరి తోడను పోట్లాడరాదు. వెకిలితనపు పోకడలక్కరకురావు. ఒక

రిపై నొకరితో చాడీలు చెప్పువారికిని వీరికిని తగవులు పెట్ట
కూడదు.

క. బంతులను పక్షపాత ము
కింతైనను జేయరాదు ♦ హీనదశల సా
మంతుల నొక భంగి నిరీ
క్షింతురు బుధులెల్ల సంత ♦ సిల్లఁగుమారీ. 51

టీ. బంతులను = పఙ్క్తి భోజనములలో, ఒకింతైనను=ఏమాత్రమును, పక్షపాతము=తనవారు పెరవారనుభేదము, జేయరాదు = కనపడనీయఁగూడదు. (ఉత్తమస్త్రీలు) హీనదశల=తక్కువగా ధనముగలవారిని, సామంతుల=గొప్పవారిని, ఒకభంగి=సమానముగనే, బుధులెల్ల=మంచివారందరు, సంతసిల్ల=సంతోషించునట్లు, నిరీక్షింతురు=గౌరవింతురు.

తా. పదుగురను భోజనమునకు బిలచినపుడు కొలది గొప్ప భేదములు పాటింపగూడదు. మంచి ఇల్లాండ్రు పేదలను ధనికులను సమానముగనే చూతురు. అట్టి వారినే బుద్ధిమంతులు పొగడుచుందురు.

మాసిన తల మాసిన యిలు
మాసిన వలువలు దరిద్ర ♦ మార్గంబులు నెం
సి ధనవంతులైనను
గాసిల్లుదు రల్పదశలఁ ♦ గ్రాగికుమారీ. 52

టీ. బాలికామణీ-తలమాసిన =మెతకపట్టి యసహ్యముగనున్న వెండ్రుకలును, మాసినయిలు=చెత్తచెదారముతో నిండియున్నయిల్లును, మాసిన వలువలు=రంగుచెడి కుమ్ము పట్టిన బట్ట

లును, దరిద్రమార్గంబులు=దారిద్ర్యమును తెచ్చును. (స్త్రీలు వాటిని చక్కబఱపక పోయినయెడల) ఎంతేసిధనవంతులైనను=ఎంతగొప్ప డబ్బుగలవారైనను, అల్పదశలు=నీచగతుల, కాగి=కాల్పబడి, గాసిల్లెదరు=బాధపడెదరు.

తా. ఎంతధనవంతులైనను, మాసిపోయిన వెండ్రుకలనట్లే యుంచి, యిల్లూడ్చి ముగ్గులు పెట్టుటమాని, మురికి బట్టలే కట్టుకొనుచు నిల్లాండ్రుండినచో, త్వరలో నాదశమారి, దారిద్ర్యమున మునింగి దుఃఖమునందె యాతమంద వలసి వచ్చును.

క. సన్నికలుఁ బాత్రమ్ములను
దన్నుక పోరాదు; కాలఁ దగిలిన యెడలన్
గన్నుల నద్దుకొన న్వలె
గ్రన్నన సిరియందు నిలుచు గానకుమారీ. 53

టీ. సన్నికలున్=సన్నికల్లును, పాత్రమ్మును=అందలిరాయిని, దన్నుకపోరాదు=తన్నుకొనుచు నడువరాదు. కాలన్ + తగిలిన యెడలన్=ఒకవేళ కాలికి తాకినట్లయిన, గ్రన్నన=వెంటనే కన్నులన్ + అద్దుకొనన్వలె=కండ్లకద్దుకొనవలయును. (ఎందువల్లననగా) అందు=ఆసన్నికలున, పాత్రమునందును,సిరి=లక్ష్మి,నిలుచున్ + గానన్=ఉండును గావున.

తా. లక్ష్మిదేవి సన్నికల్లు పాత్రముల యందుండును గావున వాటికి కాలిసి తగులనీయరాదు. పొరపాటునఁ దగిలినను వెంటనే కన్నుల నద్దుకొనవలయును.

క. దీపము వెలిగించెడిచోఁ
జీపురు పుడకుంపవలయు • చేతుల నేతన్
బాపము వాలౌదువు, మఱి
లోపలనిది తలఁపవలయు • రూఢిఁగుమారీ. 54

టీ. దీపము=దివ్వెను, వెలిగించెడుచోన్ = పుట్టించునపుడే, (అప్రమిదలో) చీపురుపుడక=సన్నని పుల్లను, ఉంపవలయును, చేతులన్=(అట్లుంచకవత్తిని) చేతితో (నెగద్రోసినచో) నేతన్=చమురంటుకొనునుగాన, పాపము పాలౌదువు=దోసముచేసినదాన వగుదువు. ఇది=ఈపైసంగతిని. మదిన్=మనస్సునందు, రూఢిగా తలంపవలయు=ఊహించవలయును.

తా. దీపపువత్తి నెగద్రోయుటకు సన్నని పుడకనుంచవలయును. చేతితో నెగద్రోయుచో చమురంటుకొనును. అది దోషముగాన జ్ఞప్తి యందుంచుకొనుము.

క. సరకుల యెడజాగ్రత్తయుఁ
జుఱుకు పనులయందు; భక్తి సుజనులయందున్
గరుణయనాథుల యెడలం
దరుణికిఁ జెలువారవలయు • ధరణిఁగుమారీ. 55

టీ: దరుణికి=ఆడుదానికి, సరుకులయెడ=సామగ్రిని గుఱించి జాగ్రత్తయు=శ్రద్ధయున్నూ, పనులయందున్=కార్యములొనరించుటలో, చుఱుకు=తొందరయున్నూ సుజనులయందున్=మంచివారియందు, భక్తి=విశ్వాసమున్ను, యనాథులయెడలన్=దీనులయెడల, కరుణ దయయున్ను, ధరణిన్=ప్రపంచమున, చెలువారవలయున్=శోభిల్లవలయును.

తా. స్త్రీలకు, యింటిలోని సామగ్రినికాపాడు శ్రద్ధయు, ఏమఱక యేపనినైన సేయగలవడియు, మంచివారిని గౌరవించు భక్తియు, దిక్కుమాలినవారిగాను దయయు, నుండితీరవలయును.

క. చెప్పినఁ జెప్పక యుండినఁ
దప్పక సేయంగవలయుఁ ◆ దనపను లెల్లన్
మెప్పొదవఁగాను, లేదా
ముప్పొదవునుగాదె పొందు ◆ ముద్దుకుమారీ. 56

టీ. మెప్పొదవగాను-(ఎల్లరు) సంతోషించులాగున, తన పనులెల్లన్-**తాను** జేయవలసిన కార్యములన్నియు, చెప్పినన్+చెప్పకపోయినన్-(మగఁడులోనగువారు) ఆనతిచ్చినను ఈయకపోయినను, తప్పక+సేయఁగ+వలయు-ఒనరించితీరవలయును; లేదా (వారివీరిమీద నెపముపెట్టి) మిన్నకుండిన యెడ, గాదె పొందు దఁగ-ఎక్కుడైనను, ముప్పొదవునుగాదె-ఆపద వచ్చునుగాదె.

తా. వారువీరు చెప్పలేదని జాగుసేయక తనపనులన్ని తానే యొనరింపనిచో ముందు తానే అనేక కష్టములు పాలగును.

క. ఎంగిలి పరులకుఁ బెట్టకు,
కంగున మ్రోయంగ నీకు ◆ కాల్మెట్టియలన్
బంగారు లాభముండిన,
దొంగఁ జేయుబుద్ధి ◆ తొలఁగుఁ గుమారీ. 57

టీ. పరులకు=పెరవారికెవరికిని, ఎంగిలి, పెట్టకుము. కాల్మెట్టియలన్-కాలుమెట్టెలను కంగున=కంగుమనునట్లు మ్రోయంగ నీకు=మ్రోతపుట్టులాగున నడువకు; బంగారు=బంగారము, లాభముండినను=చేత దిక్కి యుండినను, దొంగితనము=ఎత్తుకొని పోవు

టకు, చేయుబుద్ధి=ప్రోత్సాహపడుచు ఊహను, తొలచుఁ= తొలంగించుకొమ్మా.

తా. ఇతరులకెవ్వరికిని యెంగిలిపెట్టకూడదు. కాలిమట్టెలు ధ్వనించులాగు నడువగూడదు. బంగారపుముద్ద దొరకినను, ఇంట బెట్టుకొందమను నూహ నీమనసునకు దట్టనీయకుము.

క. ఆపదలకోర్చి సంపద
లాపయి భోగించుననెడి ♦ హార్ద్యోక్తుల, నీ
లోపలఁ దలఁచుచు, లాందరు
దీపము చందమున వెలుఁగ ♦ దివురు కుమారీ. 58

టీ. ఆపదలకు=సంకటములు పడవలసి వచ్చినప్పుడు, ఓర్చి= ఓర్పుగలిగియుండినవారు అపయిన్=పిమ్మట సంపదలు=సిరులను, భోగించు=అనుభవించఁగలరు, అనెడి=అనేటటువంటి, హార్ద్యోక్తులన్=ఉల్లాసమొదవించు పలుకులను, నీలోపలన్=నీ హృదయమున తలఁచుచు=స్మరించుకొనుచు, లాందరు దీపము చందమున=స్వచ్ఛమైన వెలుతురిచ్చు దివ్వెవలె వెలుఁగన్ + దివురు=విరాజిల్ల నూహింపుము.

తా. కష్టముల కోర్వజాలినంగాని సౌఖ్యములను బొందజాలరనుపలుకు మననము చేయుచు కష్టములెల్ల యోర్పు గలిగి వహించి ప్రసిద్ధిగాంచుము.

క. తన కడుపు కట్టుకొని యె
నను, జుట్టమునకును బెట్టి ♦ నను కీర్తివహిం
చును, భుక్తిముక్తులబ్బును;
తనకెవ్వరు సాటిరారు ♦ ధరణిఁ గుమారీ. 59

టీ. తనకడుపు కట్టుకొనిదైనను=తనయాకలి కోర్చియైనను, చుట్టమునకు=బంధుగునకు, వెట్టిన, కీర్తి=ప్రసిద్ధి, వహించును= పొందును, భుక్తి=(తనకు)భోజనము, ముక్తి=మోక్షము, అబ్బును=సంప్రాప్తించును. ధరణిన్=లోకములో తనకు ఆ స్త్రీకి, ఎవ్వరు=ఏవారును, సాటిరారు=సమానముగా నేరరు.

తా. తానెంత యాకలిగొనియున్నను, వేళకు వచ్చిన వారికి ముందు భోజనమిడెడు ధన్యాత్మురాలికి ఘనకార్యము చేసిన వారును సాటిరారు.

క. వడిదని పించుకొనుటకున్
గడిదైనను బట్టకుండు ♦ గాంతలలో, నె
క్కుడు గుణవతి యనిపించెడి,
నడవడి నేర్చుటయె,కడు ♦ ఘనంబు కుమారీ. 60

టీ. వడిది+అనిపించుకొనుటకున్=త్వరపడు స్వభావముగలది (ముందు వెనుక లాలోచింపదు) అను చెడుపేరు పొందుటకు, గడిదైనన్+పట్టకుండు=క్షణమే చాలును. గాంతలలోన్ = స్త్రీల యందు ఎక్కుడుగుణవతి=చాలా బుద్ధిమంతురాలు, అనిపించెడి= అను పేరుగాంచెడి, నడవడి=ప్రవర్తనము, నేర్చుటయే= తెలుసుకొనుటయే,కడున్=మిక్కిలి ఘనంబు=గొప్ప (కష్టము)

తా. చాలా త్వరపడునదియను చెడుపేరు త్వరలోవచ్చును కాని, స్త్రీలలోనెల్ల మిగుల ధర్మగుణములు గలది యనిపించుకొననేర్చుటయే చాలా కష్టము.

క. చెప్పకు చేసినమేలు నొ
కప్పుడయినఁగాని దాని ♦ హర్షింపరుగా,

గొప్పలు చెప్పిన నదియును
దప్పేయని చిత్తమందుఁ ♦ దలఁపు కుమారీ. 61

టీ. కుమారీ! ఒక్కప్పుడయినను=ఎన్నడును, చేసిన మేలును= (నీవు పరుల) కుపకారముచేసిన సంగతి, చెప్పకు=(పరులెవరి యొద్దను) చాటింపకు, దానిన్=అట్లు చెప్పుటను, హర్షింపరుగా= లోకులుమెచ్చుకొనరు సుమా. గొప్పలు=లేనిడంబములు, చెప్పినను, అదియును=ఆ చెప్పుటయు తప్పేయని=మంచిది కాదని చిత్తమందున్=మనస్సున, తలంపు=ఊహించుకొనుము.

తా. తానొకరి కుపకారముచేసిన, పరులు దానిని చెప్పుకొన వలయుఁగాని తాఁజెప్పుకొనఁగూడదు. అంతేకాక, లేనిపోని గొప్పతనమును చెప్పుకొనుట, తప్పేయని యూహింపుము.

క. ఎంతటి యాఁకలిగొన్నను
బంతినిగూర్చుండి ముందు ♦ భక్షింపకు సా
మంతులు బంధువులును నిసు
మంతైనను జెల్లదందు ♦ రమ్మ కుమారీ. 62

టీ. ఎంతటి యాఁకలిగొన్నను=ఆఁకలిచే మిక్కిలి బాధపడుచున్నను, బంతిని+కూర్చుండి=పదుగురతో భోజనముసేయ కూర్చున్నపుడు, ముందుభక్షింపకు=ముందుగాఁదినకుము (అట్లుతినుచుండిన) సామంతులు=పెద్దలును, బంధువులును=చుట్టాలును, ఇసుమంతైన=ఏ మాత్రమును, చెల్లదందురు=మంచిదిగాదందురు.

తా. పదిమందిభోజనమునకు గూర్చున్నపుడు, ఆఁకలి వేయుచున్నను ముందుతినుచుండరాదు. అది బందుగులుగాని, పెద్దలు గాని మెచ్చరు.

క. అధికారము లేని పనుల
నధికారము చేయఁబోకు మదిఁ దలఁచి నీ
కధికంబగు నీ వారిక
బుధులదివిని హాస్యమొందఁబోకు కుమారా. ॥63

౬౩. అధికారము లేని పనుల నీవు వ్యవహారమైన పనుల గొని, అధికారము చేయఁబోకు పెత్తనము పైవేసికొనకుము. అట్లు నీవు పూనినచో, నీ వారికి, నీ పెద్దలకు కోపము ఆ కోపము, అధికమగుచు ఎక్కువగును గాదె ఆ సంగతి, పని, బుధులు పెద్దలు, హాస్యముచేయఁబోరు సందేహింపకు.

తా. అనవసరమైన కార్యములు వ్యర్థము గలిగించుకొనినచో, నీబాంధవులకు కోపమువచ్చును వారు నిన్ను నీపై నవ్వుదురు.

క. తానన్నను వడిగొనెనం
గీసించెను ధర్మనిగాని • విడువఁగరాదే
మానము ; చంద్రమతిని
తానఁ దలఁపోయవలయు • నాత్మ కుమారా 64

౬౪. తాను, అన్నదు నశించియైనను అమ్ముకొనిపోయినను, గీనుండుటనగ కృశించియున్న ధర్మపతిని మొక్క, ఆ దుఃఖమును, తెప్పట్టి పాలగించుట, సతికిన్ పతివ్రతయైన స్త్రీకి, మానము-ధర్మము. చంద్రమతి మొదలైనవారిని (ఆ విధముగా హరిశ్చంద్రుని ఋణముదీర్చుటకై అమ్ముడుపోయిన) చంద్రమతి యను ఇల్లాలిని, ఆత్మ-హృదయమున, తలఁపోయవలయును = స్మరించవలయును.

తా. భర్తయగు హరిశ్చంద్రుని ఋణముదీర్చుటకై తన్ను విక్రయించుట కిష్టపడిన చంద్రమతి వలె, మానవతులు, పెనిమిటికివచ్చిన కష్టములు తీర్చుటకు సిద్ధముగా నుండవలయు.

క. తనకంటె పేదరాండ్రం
గని యంతకుఁదనకు మేలు • గాయనవలయున్
తనకంటె భాగ్యవంతులఁ
గని గుటకలుమ్రింగ మేలు • గాదు కుమారీ. 65

టీ. తనకంటె, పేదరాండ్రన్-బీదవారిని, కని, యంతకున్ = ఉన్నంతలో, తనకు మేలుగా= తా నదృష్టవంతురాలుగదా అనవలయును. తనకంటె, భాగ్యవంతులను ఎక్కువగా కలిగియున్న వారిని, కని, గుటకలు మ్రింగన్-తనకంత లేకపోయెనే యనుకొనుట మేలుగాదు- మంచి పద్ధతి కాదు.

తా. తనకున్నంతలో సంతృప్తిపడి యుండవలయు; తక్కువవారిని పరిహసింపరాదు; ఎక్కువ వారిని గని, ఆశపడను గూడదు.

క. విఱుగఁబడి చనఁగూడదు,
పరుల నడకలెన్ని తప్పు • పట్టఁ జనదు ని
ష్ఠురములు పలుకఁగూడదు,
కలహపుఁగవలె మేలు, మేలు • గలదు కుమారీ. 66

టీ. విఱుగబడిచనన్ + కూడదు- బడాయిగా తిరుగరాదు, పరులనడకలు=ఇతరులనడకలు=ఇతరుల ప్రవర్తన, ఎన్ని-గణించి, తప్పు, పట్టన్, జనదు-వంకలపెట్టుటకూడదు. నిష్ఠురములు-(ఒకరిని)

కఠినమైనమాటలు, వచింపన్+కూడదు—అనరాదు, మేలు మంచి మార్గములు, కఱపవలె—(ఒకరికి) నేర్పునట్లు సంచరింపవలయును, (అది) మేలు—మంచిపద్ధతి.

తా. గర్వముతో నడువకు (ప్రవర్తింపకు) ఒకరిలోపములు పరిగణింపకు ఎవ్వరిని, పరుషముగ మాటలనకుము. ఒకరికి మంచి చెప్పునట్లుండవలయునుగాని, తాను చెప్పించుకొనునట్లుండ రాదు. అట్లున్న నీకు శుభములగును.

క. కోపమున నప్పుడాడని
రూపించిన మాట కొన్ని ♦ రోజులు, చనినం
జూపెట్టుదు, నని శాంతము
లోపలఁ గొనవలయు ధర్మ ♦ జ్ఞ కుమారీ. 67

టీ. ధర్మజ్ఞే=ధర్మమునం దాసక్తిగల యువతీ, కోప మునన్+అప్పుడు—కోపమువచ్చినపుడు ఆడన్—అనుటకు, నిరూపించినమాట, రుజువుగలమాట, కొన్నిరోజులు, చనినం—పోయిన పిమ్మట, చూపెట్టుదునని—రుజువుచేసెదనని, లోపలన్—మనస్సున, శాంతముగొనవలయు—మిన్నకుండవలయు.

తా. మంచివారైన స్త్రీలు, కోపము వచ్చినప్పు డనవలసిన మాటయే యుండినను, తరువాత నెమ్మదిగనే రుజువుచేయవచ్చు నని నిమ్మళముగా నూరకుండుట మంచిది.

క. కలహాపడు నింటనిలువదు
కలిమలు జవరాలు, కాన ♦ కల కాలం బే
కలహములు లేక నెమ్మది
మెలఁగంగా నేర్చెనేని ♦ మేలుకుమారీ. 68

టీ. కలహంపడునింటఁ=పోరాటములున్న గృహమున, కల ముల జవరాలు=సిరి, నిలువదు=లేచిపోవును, నెమ్మది (కావున) నిర్మలమగు బుద్ధితో, ఏ కలహము లేక=ఏపోరును లేక, సమ్మతి= మంచి మనస్సు గలిగి, మెలఁగంగా + నేర్చె నేని=ప్రవర్తింపఁ జాలినచో మేలు=మంచిది.

తా. కలహమున్న యింట కలిమియుండదు. కనుక, బ్రతికి యున్నంతవరకు నొకరితోఁ గయ్యమునకు పోవక శాంతముగా నుండుట మేలు.

క. గురు శుక్రవారముల నుం
దిర గేహాళులయందు లక్ష్మి ♦ తిరముగ నిలుచుం
గర గడికనలికి ముగ్గిడి
గురుభక్తి మెలఁగఁ బాయుఁ ♦ గొదువ కుమారీ. 69

టీ. ముందిర గేహాళులు=ఇంటిగుమ్మములయందు; లక్ష్మి=సిరి, గురుశుక్రవారములఁ, తిరముగ నిలుచుఁ=నిలుకడగలిగి వాస ముచేయును. (కావున) గరగడిక=చక్కగా (గుమ్మములు మొదలగునవి) అలికి, ముగ్గిడి=ముగ్గుల పెట్టి, గురుభక్తిఁ=మిక్కిలి భక్తితో, మెలఁగ=నడచుకొన్న, కొదువ=కొఱత, బాయుఁ= తీరును.

తా. గురుశుక్రవారములలో గుమ్మములందు లక్ష్మి యుండును కావున చక్కగా నలికి ముగ్గులు పెట్టి చేయవలసిన పూజాదివిధులు చక్కగా నెరవేర్చిన కొఱఁతలుండవు.

క. అపకీర్తిఁ బొందుట క
ష్టపుఁ బనిగా నెక్కగడియ ♦ చాలును కీర్తిన్

నిపుణత వహింపవలయును
జపలగుణము లెల్ల బాసి ♦ చనగఁ గుమారీ. 70

టీ. అపకీర్తి=దుర్యశము పొందుట, కష్టపుఁబనికాదు= ప్రయాస పడవలసిన సంగతిగాదు. ఒక్క గడియచాలును=కాలయాపనముతో నవసరమైనదిగాదు. కీర్తికి=ప్రతిష్ఠను చపలగుణము లెల్లఁ=చాంచల్యస్వభావమంతయు, బాసిచనఁగ=విడిపోవునట్లు. నిపుణతవహింపవలయును=నేర్పుగలిగి చరింపవలెను.

తా. చెడుపేరు సంపాదించుట సులభముగావున, నలజడి జెందియైన, చంచలత లేని నిత్యయశము సంపాదింపవలయును.

క. సరకులు బట్టలు వన్నెల
కెరవులు తేఁదగదు తెచ్చి ♦ నేనిసరకు ల
క్కఱ దీర్చుకొనుచు వెంటనె
మరలింపక యున్నఁ దప్పు ♦ మాటకుమారీ. 71

టీ. బాలికామణీ— వన్నెలకు=గొప్పగా కనఁబడుటకు, సరకులు=ఆభరణములుగాని మతేవిగాని, బట్టలు. (మంచి మంచి) యుడుపులు, ఎరవులు, తేన్ + తగదు=తీసుకొని రాఁగూడదు. తెచ్చి నేని=తీసుకొని వచ్చినను, అక్కఱ దీర్చుకొని=అవసరము గడుపుకొని, వెంటనే, మరలింపక యున్న=(తిరిగి) యిచ్చివేయక యున్న, తప్పుమాట=చెడుపేరగును.

తా. అవసరమున కేయమ్మునైన నడిగితీసుకొని వచ్చుట తగదు. ఉన్నంతలో జరుపుకొన్న నీచముగా జూడరు. అటుగాక, ఏవస్తువులనేని తెచ్చినచో, పనిదీరినతోడనె తిరిగి ఇచ్చివేయుట యుచితము.

క. గొప్పదశ వచ్చెననుచు ను
కప్పుడయిన గర్వపడకు, ♦ మది తొలఁగినచో
జప్పట్లుజఱతు రందఱుఁ
దప్పని దండించు దండ ♦ ధరుఁడుకుమారీ. 72

టీ. గొప్పదశ=ఎక్కువయైనస్థితి, వచ్చెననుచున్=లభించెనని, ఒక్కప్పుడైన=ఒక నిముసమైనను, గర్వపడకుము=డంబముగా నందరకంటె ఎక్కువదాన నని సంచరింపకుము, (ఏలయన) అది పోయినచో= ఆ స్థితిమారి (పేదరాలవైన) అందరు=లోకులు, చప్పట్లు చఱతురు=(జాలిపడుటకు బదులు) హేళనసేయుదురు. (మఱియు) దండ ధరుఁడు=యముఁడు, తప్పని=పాపము చేసితివని, దండించును=శిక్షించును.

తా. సంపదలు శాశ్వతములు గావు, అవి లభించినపుడు నమ్మి గర్వించితి మేని, అవి తొలఁగినపుడు జనులు గేలిసేయుదురు. యముఁడు బాధించును.

క. సుమతియును, చంద్రమతియును,
దమయంతియు, జానకియును, ♦ ద్రౌపదియును, బ
న్నములంబడి పతిభక్తిం
గ్రమమున నడుపుటలుతలఁపఁ ♦ గాదెకుమారీ. 73

టీ. సుమతియున్=సూర్యుని గమనము నిరోధించి భర్తను కాపాడుకొన్న సుమతియనునామె, చంద్రమతియును=భర్త సత్యమును గాపాడుటకు తన్ను విక్రయింప ననుమతించిన యిల్లాలైన చంద్రమతియు, దమయంతియు=పాతివ్రత్యముచేత ఎఱుకవాని సంహరించి ఆపదదొలంగించుకొన్న నలునిభార్యయైన దమయం

తియు, జానకియు=శ్రీరామునే స్మరింపుచు, రావణునుద్యానమున నుండి, వాని బెదరింపులకు జంకక ధర్మమున్నెఱపిన సీతాదేవియు, ద్రౌపదియు=అనేక ఆపదలు వచ్చినను, భర్తల విడచియుండని, పాండవుల యిల్లాలగు ద్రౌపదిదేవియు, బన్నములంబడి=ఇక్కట్టు లనుభవించియు, పతిభక్తిం=భర్తయందే తలఁపు నిలిపియుండు వ్రతమును, క్రమమునన్=నియమము తప్పకుండా, నడపులు=నెఱపులు, తలఁప=నీవు(దినదినము)తలంచ, కాదె=కూడదా.

తా. సుమతి, చంద్రమతి, దమయంతి, జానకి, ద్రౌపది మొదలగు వారెల్లరు నెన్నియాపదలు వచ్చినను, మగలయందే మనస్సుల లగ్నము చేసి యాపదల లక్ష్యము చేయక ప్రసిద్ధిగాంచిరి. ఆకథలు రోజును చదువుకొనుచు నీవు ధర్మము కాపాడ ప్రయత్నింపఁగూడును.

క. సుమతియనునాపె పతికై
శ్రమనొందుట, నీచసేవ • సలుపుటయు, నియ
ద్గమన నిరోధము భానున
కమరించుట యుందలంపు • మాత్మ కుమారీ. 74

టీ. బాలికావర్గ-సుమతియను నాపె, పతికయి+శ్రమనొందుట=(మగనియాయుష్షు దీర్ఘమగుటకు, ఆరోగ్యము గలుగుటకును, కష్టపడుట) నీచసేవ సలుపుట=అల్పులను కొలచియుండుట, భానునకు=సూర్యునికి, వియద్గమన+నిరోధము అమరించుటయుం=ఆకాశ సంచారమును అడ్డగించి నిలిపివేయుటయు, ఆత్మ=నీహృదయము, తలఁపు=ఊహించుకొనుము (ఆమె యెట్టి మాహాత్మ్యము గలదో తెలిసికొనుము.)

తా. తొల్లిసుమతి మహాపతివ్రతయై, తనభర్త సూర్యోదయమగుసరికి ఆమె భర్త మృతించునని యెఱింగి, ఆనాడు సూర్యోదయమే లేకుండఁజేసి, తన భర్త ప్రాణములు నిలుపుకొనియెను. అట్టి గొప్పతనము సంపాదించుటకు ప్రయత్నముసేయవలయును.

క. వాణియు శర్వాణియు, హరి
రాణియు, వాక్కునను మైన నురంబున నుంటల్
రాణఁదిలకించి మదిలోఁ
బాణిగ్రాహియెడ నల్పు భక్తికుమారీ. 75

టీ. వాణియు=బ్రహ్మదేవుని భార్యయు, శర్వాణి=శివునర్ధాంగియు, హరిరాణియు=విష్ణుమూర్తి పత్నియు, (క్రమముగ) వాక్కునను=భర్తయొక్క నాలుకయందును, మైన్=శరీరమంతెల్ల సగముగాఁగొనియును, ఉరంబున=ఱొమ్మునందును, ఉంటల్=నివసించుచుండుట మదిలోన్, రాణన్=చిత్తశుద్ధితో, తిలకించి=జ్ఞప్తికి దెచ్చికొని, పాణిగ్రాహియెడ=భర్తయందు, భక్తి=ప్రేమాదులను, నలుపుము=గలిగి ప్రవర్తింపుము.

తా. సరస్వతి, పార్వతి, లక్ష్మియు భర్తలయందు భక్తిగలిగి యొకర్తుముఖమునందును, యొకర్తుసగము దేహమునను, యొకర్తువక్షస్థలము నందును, కాపురము చేయుచున్నారు. పతివ్రతలన నట్టివారో యెఱింగి నడచుకొనుము.

క. వర్షించు నపుడు తాఁగను
బిడ్డనికిం దల్లిభంగిఁ ప్రేమదలిర్పన్

వడ్డింపవలయు భర్తకు,
నెడ్డెతనము మానవలయు • నెందుఁగుమారీ. 76

టీ. భర్తకు, వడ్డించునపుడు=భోజనము పెట్టునపుడు, తల్లి, తాన్ + కను + బిడ్డనికిభంగి=తను కన్నపిల్లవానికి పెట్టునట్లు, ప్రేమ+దలిర్పగ=ప్రియము ప్రకాశించుతెఱఁగున, వడ్డింపవలయును. ఎందును=ఎప్పుడును, ఎడ్డెతనము=లక్ష్యములేకయుండుటను, మానవలయు=మాఱువవలయు.

తా. భోజనము పెట్టునప్పుడు, భార్య, భర్తకు తల్లియేమో యనుకొనులాగున నుండవలయు. కాని, నిర్లక్ష్యము, మొదలగునవి చూపరాదు.

క. పవళించు నపుడు రంభా
కువలయ దళనేత్రిభంగిఁ • గోరినరీతిగ
ధవునకొన గూర్పవలయును,
దివిభువినుతి బొందునట్టి • తెఱవకుమారీ. 77

టీ. పవళించు నపుడు=పరుండు వేళ, రంభా కువలయ దళనేత్రి=రంభయను దేవవేశ్య, భంగి=విధమున, ధవునకు=పెనిమిటికి, కోరినరీతిగ=ఇష్టమైనపద్ధతిని, ఒనగూర్పవలెన్=సంసారసుఖమునందఁ జేయవలెను అట్టితెఱవ=ఆమాదిరి నెలఁత, దివి=స్వర్గమున, భువి=ధాత్రియందు, నుతిబొందు=కీర్తిగాంచును.

తా. రంభవలె సంభోగ సౌభాగ్యము భర్తకు గలిగించిన స్త్రీ, సకలలోకముల యందును సన్నుతిగాంచును.

క. ఆలోచన లొనరించెడి
వేళలలో, మంత్రిభంగి, • వివరింపవలెగ

కాలోచిత కృత్యంబుల
భూలోకమునందు కీర్తి • బొందుదువు కుమారీ. 78

టీ. కాలోచిత కృత్యంబుల=సమయానుకూలములగు కార్యముల విషయమై, ఆలోచన=యోచనలు, ఒనరించెడి=సలిపెడి, వేళలలో=తరుణములయందు. (భార్య, భర్తకు) మంత్రి భంగి=మంత్రియెట్లు 'ఇదిమంచి, ఇదిచెడ్డ'యని చెప్పునో అట్లు, వివరింపవలెన్=వేరుచేసి ఉపాయములు చెప్పవలయును. (ఇట్లు భర్తకు ఉపకరించి) భూలోకమునందు, కీర్తిబొందుదువు.

తా. మగడాలోచన తెగక, చిక్కుపడుచున్నప్పుడు, భార్య మంత్రివలె యుపాయములు చెప్పి, యశమందవలయును. కాని నాపని కాదని యూరకుండ గూడదు.

క. పనిసేయు నపుడు దాసీ
వనిత విధంబునను మేను • వంపఁగవలయున్
ధనవంతుల సుతయైనను,
ఘనతగలుగు దానివలనఁ • గాదెకుమారీ. 79

టీ. పనిసేయు నపుడు=గృహసేవయందు, దాసీవనిత విధంబున=ఊడిగపు బానిసవలె, ధనవంతుని సుతయైనను=గొప్పయింటిబిడ్డయైనను, మేను వంపఁగవలయున్=గర్వముమాని శరీరమువంచి పనిచేయవలెను. కుమారీ! దానివలనఁ గాదె=అట్టులొనరించుటచేతఁ గదా, ఘనతగలుగు=గొప్పపేరువచ్చును.

తా. బానిసవలెనె ఒళ్లువంచి గృహకృత్యములు, పెద్దల సేవ మొదలగు పనులెల్ల నెఱవేర్చినయింటికి, యింతింతనరాని ప్రతిష్ట గలుగును

క. దానములు ధర్మకార్యము
లూనంగా గలిగినంత • యుక్తక్రియలన్
మానవతుల కిది ధర్మము
గా నెఱిగి యొనర్పవలయుఁ • గాదె కుమారీ. 80

టీ. దానములు=ధర్మ కార్యములు, యుక్తక్రియలన్=తగినవిధమున, కలిగినంత=ఉన్నంతలో, ఊనంగా=(చేయఁ) బూనుట, ఇది=అనునది, మానవతులకు=ఇల్లాండ్రకు, ధర్మముగా=విధాయికముగా, ఎఱిగి=తెలిసి, యొనర్పవలయు=ఆదానధర్మములు చేయవలయు

తా. తనకలిమికి తగినంతగా, యుక్తమైన మార్గముల దానధర్మము లొనరించుట యిల్లాండ్రకు మంచిది.

క. శ్రమయెంత సంభవించిన,
క్షమ మఱువఁగరాదు ధరణి • చందంబున స
త్యమునఁ బ్రవర్తించిన యా,
రమణియె లోకంబునందు • రమణికుమారీ. 81

టీ. ఎంత=ఏపాటి, శ్రమ=కష్టము, సంభవించినను, వచ్చినను, ధరణిచందంబున=భూదేవివలె, క్షమ=సహనమును, మఱువఁగరాదు=వహించియే యుండవలయును. (మఱియు) సత్యమునన్=నిజమేపల్కు వ్రతముగలిగి, ప్రవర్తించుయారమణియె=నడచుకొను నాయింతియే, లోకంబునందు, భూమి, రమణి=స్త్రీ యను పేరునకుఁ దగినది.

తా. భూదేవివలె ఎన్నికష్టముల నైనను సహించి, భరించవలయును. ఎట్టివేళను నిజమాడనేవలయును. అట్టియెడనే స్త్రీత్వము సార్థకమగును.

క. ఈరీతిఁ దిరుగనేర్చిన
నారీమణి కీర్తిఁబొందు ♦ నరలోకముం
దూఱులు తొలంగి పోవును
ఘోరదురిత సంఘమెల్ల ♦ గుందుఁగుమారీ. 82

టీ. నారీమణీ=ఉత్తమురాలు, ఈరీతిన్=ఈ పైవిధముగా, తిరుగనేర్చిన=సంచరింపఁ జాలిన, నరలోకమునన్, కీర్తిన్ పొందును. దూఱులు=నిందలు, తొలంగిపోవును=మాసిపోవును. ఘోరదురిత సంఘమెల్ల=ఎంతగొప్ప పాపమైనను, కుందున్=నశించి పోవును.

తా. పైమాదిరిగా సంచరించిన స్త్రీకి. ఇందు కీర్తిగలుగును. నిందలు మాయును. పాపపరిహారమగును.

క. కామము సంకల్పంబున
బామొందెడు; తొలఁగు దేహ ♦ భావము దెలియన్
వేమఱునిది పరికించుట
క్షేమంబగు ముక్తిగని ♦ సుఖింపుకుమారీ. 83

టీ. సంకల్పంబున = మనస్సుయొక్క వ్యాపారము చేతనే, కామము=(ఏవిధమైన) (కోరిక) (యైనను) బాము = పుట్టుక బొందెడు=గాంచును, దేహభావము = శరీరము యొక్క ధర్మము తెలియ= తెలిసికొన్న తోడనే, తొలఁగు=(ఆకోరిక) వెడలిపోవును. వేమఱు=ఎల్లప్పుడును, ఇవి పరికించుట = ఈసంగతిస్మరించుటను, క్షేమంబగు=మేలుగలుగును. [చక్కగా నడుచుకొని] ముక్తి గని=కైవల్యము జేరి, సుఖించు=సుఖముగా నుండుము.

తా. మనస్సువలన కోరికలు పుట్టును. అవి, శరీరధర్మమును గుఱుతించినడచుకొన్న, మనల బాధింపవు. ఈవిషయమును మనస్సునందుంచుకొని కోరికలకు లోబడక శాశ్వతసుఖమును గాంచుము.

క. పరజనము లాచరించెడు
దురితంబులఁ గ్రోధగుణము ♦ దోచెడి, నధిక
స్ఫురణన్ క్షమగైకొనినం
తఱుఁగు, నది యెఱింగి మెలఁగఁ ♦ దగును కుమారీ. 84

టీ. పరజనులు=ఇతర మనుష్యులు, ఆచరించెడు=సలుపుచున్న, దురితంబులన్ = చెడ్డకార్యములవలన, క్రోధగుణము = కోపమను గుణము, దోచెడి=పుట్టును, అధికస్ఫురణన్=మిక్కిలిజ్ఞానముగలిగి, క్షమగైకొనినం=ఓర్పుగలిగినచో, అది తఱుఁగు=తగ్గిపోవునని, యెఱింగి=తెలిసికొని, మెలఁగఁదగును=ప్రవర్తింపనగును.

తా. ఇతరులెవరైనా తప్పుకావించిన కోపమువచ్చును. కాని ఆ కోపమును నిదానముతో అణచుకొనవలయును. [దానినల్లే విడిచిన మనమే పాపము చేయవలసివచ్చును] ఇది మనస్సునందుంచుకొనుము.

క. దృశ్యపదార్థము లెల్లను,
నశ్యములని తలఁపకుండి ♦ నను లోపంబౌ
దృశ్యంబున నస్థిరత న
వశ్యముచిత్తము నఁ ♦ దలఁపవలదె ? కుమారీ. 85

టీ. కుమారీ! దృశ=కనపడే, పదార్థములు=వస్తువులు, ఎల్లను= అన్నియు, నశ్యములు + అని=నాశము చెందునవి అని, తలఁపకుండిన=ఊహింపకయున్న యెడల, లోపంబు + ఔ = కష్టము

వచ్చును, అస్థిరతన్ = శాశ్వతముగాదని దృశ్యంబున=ఇంద్రియ గోచరమగుదానిని, చిత్తమునన్ + తలఁపవలదె = హృదయమున నిశ్చయింపవలదా ?

తా. ఇంద్రియములకు గోచరించెడు సమస్తము శాశ్వతము గాదు. ప్రతివస్తువును నేనాటికో నశించుట నిశ్చయమని తలఁచి దేనిని అపేక్షింపకుము.

క. జనియించెడు నజ్ఞానం
బున మోహగుణమ్ము ధర్మ ♦ మున బరికింపం
దునుమాడఁబడును దీనిం
గనుఁగొని మెలఁగంగవలయు ♦ గాదె కుమారీ. 86

టీ. కుమారీ, మోహగుణమ్ము=(బుద్ధిమాంద్యమున) నవివేకము, అజ్ఞానంబున+జనియించెడు=జ్ఞానహీనత వలన, పుట్టుచున్న, ధర్మమునన్ =మంచిబుద్ధిచేత, పరికింపం= యోచించిన, దునుమాడన్ + పడును=(ఆయవివేకము)నశించును. దీనిన్ =ఈసంగతి, గనుఁగొని+మెలఁగంగన్ + వలయును= తెలిసినడుచుకొనుము.

తా. అజ్ఞానమువలన, అవివేకము పుట్టును (అందు వలననే కూడనిపను లొనరించుతురు. మంచిబుద్ధిచేత నాయవివేకము తొలంగిపోవునని తెలిసికొనుము.

క. కులమున, విత్తంబున, వి
ద్యలను, మదంబుద్భవించు ♦ నాయా పెంపుల్
దలఁపోయ మరలుసిది హృ
జ్జలజంబునఁ దలఁపవలయు ♦ సతముకుమారీ. 87

టీ. బాలికామణీ! కులమున=సేనయుంటి గొప్పతనమువలన

నైనను, విత్తంబున=తనకుగల విత్తముదలచు కొన్నను, విద్య లను=తనకుగల చదువుతలచినను, మదంబు+ఉద్భవించు=పొగ రు+పుట్టును ఆయాపెంపుల్=ఆయాగొప్పతనము వచ్చినమార్గ ములను, తలపోయక=జ్ఞాపకము దెచ్చుకొన్నయెడల, మరలు= (ఈగర్వము) మాయును. ఇది, హృజ్జలజంబున=వికాసముగల నీహృదయమున, తలఁపవలయు.

తా. కులము, ధనము, విద్య, ఇవి మిక్కిలిగా నున్నపుడు గర్వపడుట సంభవించును. కాని యివి యెట్లులభించెనో గుఱు తించుకొన్న, గర్వము తొలగిపోవును. దీనిని మఱువకుము.

క. మాత్సర్యమొఁదవు సత్యము
హృత్సరసిజమున లేమి; నెల్లప్పుడు తా
సత్సేవయందు దిరిగిన
మాత్సర్యమణంగు తెలిసి మనుముకుమారీ. 88

టీ. సత్యము = నిజమేపలు మంచిగుణము, హృత్సరసిజ మున=మనస్సను తామరపుష్పమున (వికసించిన మనస్సున) లేమిక=ఉండనియెడల. మాత్సర్యము=ఓర్వలేక పోవుట. ఒద వుక=పుట్టును, ఎల్లప్పుడు, సత్సేవయందు=గుణవంతుల పూజిం చుచు, దిరిగిన, మాత్సర్యము=ఆఓర్వలేకపోవుట. (అను దుర్గు ణము) అణఁగు=నశించు (నని) తెలిసి, మనుము=ప్రవర్తింపుము.

తా. నిజముచెప్పు స్వభావము లేకపోవుటచే, ఎన్నియో దుర్గుణములు పుట్టును; అవియెల్ల మంచివారిని పూజించుచున్న మాఱిపోవునని తెలిసికొనుము.

క. బహుకష్టంబుల బొందక
మహిలో సమకూరఁబోరు ♦ మానవజన్మా
బహహా యీజన్మంబున
నిహపరముల గొనెడుజాడ ♦ తెలుగుకుమారీ. 89

టీ. మహిలో=లోకమున బహుకష్టంబులన్ + పొందక=అనేక బాధ లనుభవింపక, మానవజన్మంబు=మనుష్య శరీరము, సమకూరన్ + పోదు=నభింపదు—అహహా=ఔరా. (అట్లుసమకూరెను కావున) ఈజన్మంబున=ఈపుట్టువులోనే ఇహపరములన్=భూలోకమున, స్వర్గమున, గొనెడుజాడన్=సుఖము లనుభవించెడు తెలంగును ఎఱుగు= తెలిసికో.

తా. అనేకబాధలు పడినఁగాని మానవులమై పుట్టఁజాలము. అట్లు పుట్టినప్పుడు వెంటనే (మరియొకటి, యే జన్మలభించునో తెలియదు గావున) ఈలోకమున గీర్తియు, పరలోకమున సుఖమును గల్గునట్లు సంచరింపవలయును.

క. ఎన్నాళ్లు బ్రతుకఁ బోదురు
కొన్నాళ్లకు మరణదశలఁ ♦ గ్రుంగుట జగమం
దున్నట్టివారి కందఱి
కిన్నిహితము సతము ♦ మంచికీర్తికుమారీ. 90

టీ. ఎన్నాళ్లు(బతుకన్ + పోదురు=ఇన్నిరోజులుబ్రతుకగలమని యెవరైనఁ జెప్పఁగలరా? జగమందున్నవారికి=లోకమునను౦డు వారికి, అందఱికి, కొన్నాళ్లకు=కొన్ని రోజులకైనను, మరణదశల=ప్రాణములుపోవు నవస్థలో గ్రుంగుట=నశించుట, నిహితము=ఉన్నదే. మంచికీర్తి=విమలమైనయశమే, సతము=శాశ్వతము.

తా. మరణము నెన్నంటియుండును. ఎన్నిరోజులు బ్రతుకు నది తెలియదు. ఎన్నిదినములకయినను చావుమాత్రము తప్పదు. లోకమున కీర్తియే శాశ్వతమైనది.

క. పెనిమిటికన్న పతివ్రత,
మును పేమృతిఁ బొందెనేనిఁ, బురుషాగమనం
బున కెదురు చూచు, వచ్చిన
గనుగొని యనురాగమెనయఁ గలయుగుమారీ. 91

టీ. పెనిమిటికన్న, పతివ్రత+మును పే+మృతిపొందెనేనిన్ = భర్తకంటె (మంచి యిల్లాలైన) భార్యముందుగ మరణించిన యెడల, పురుషాగమనంబున కెదురుచూచు=(భర్తయు లోకము బాసి తానున్న లోకమునకు వచ్చువరకు) నిరీక్షించును, వచ్చినన్= రాగానే, అనురాగమెనయ=ప్రేమలొలుకు దృష్టిగ జూచి గలయున్=కౌగిలించుకొనును.

తా. పతివ్రతలు భర్తకంటెముందుగా పరలోకమేగిన,అచ్చట నొకతలు మరచిసుఖింపక భర్తరాకకే నిరీక్షించు. ఆతడు వచ్చిన ప్రేమతో పూజింతురు.

క. మును నాథుడు తరలినచో
వెను వెంటం బోయి యెల్ల వేల్పులు పొగడం
గని పొందునిందు నందును
ఘనకీర్తులు పొందుచుండు గాదెకుమారీ. 92

టీ. మును=ముందుగా, నాథుడు=పెనిమిటి, తరలినచో= చచ్చిపోయిన యెడ, యెల్ల వేల్పులు=దేవతలందఱు పొగడన్= నుతించునట్లు, వెనువెంట నేపోయి=భర్తతోకూడనే మరణించి,

పొందు=భర్తసామీప్యమును, కని=కాంచి, ఇందున్+అందు=ఇహపరములలో, ఘనకీర్తుల=మహాయశములను, పొందుచుండుగాదె ?

తా. భర్తయేముందు మరణించిన, సహగమనముసలిపినదై పతివ్రత, యెడబాయని భర్తయొక్క పొందుగలదై దేవతలు పొగడగాఁ కీర్తియెల్లలోకముల వ్యాపింపజేయును.

క. మఱువవలెఁగీడు, నెన్నఁడు
మఱువంగావలదు మేలు, ♦ మర్యాదలలో
దిరుగవలె, సర్వజనముల,
దరిఁబ్రేమ మెలంగవలయుఁ ♦ దరుణికుమారీ. 93

టీ. తరుణి=ఆకుది, ఎన్నడున్=ఒక్కప్పుడైనను, మేలు=ఉపకారము, మఱువన్+కాదు=మఱచియుండుట కూడదు, కీడు=అపకారములను, మఱువవలెను=జ్ఞప్తినుంచుకొనకూడదు. మర్యాదలలో=మంచి యున్నచోటనే, దిరుగవలెన్=సంచరింపవలె, ప్రేమన్=మంచిమనస్సుతో సర్వజనములదరిన్=మనుష్యులందరలోను, మెలంగవలయు=తిరుగుచుండవలయును.

తా. (ఒకరు నీకుచేసిన) హానితలపుననుండ నీయకు. మేలు మాత్రము మఱువకుము. మంచివారితోడనే తిరుగుచుండుము. ఎట్టివారిమధ్యనున్నను, దయగల్గి యుండుము.

క. ఆకులోఁసంగిన కైకొని
పోకనమలి సున్నమడుగఁ ♦ బోయునఁగని యా
లోకులు నవ్వుదురు సుమా
కైకొనవలె మాఁచినడత ♦ ఘనతకుమారీ. 94

టీ. ఆకులు=తమ్ములపుటాకులు, బొసగినన్=(ఎవడైన) ఇచ్చిన, కైకొని=తీసికొని, పోక+నమలి, సున్నము+అడుగన్+పోయిన=సున్నమునకై ఎంతైనఁబోవుచున్న, ఈలోకులు=ఈజనములు నవ్వుదురు సుమా, మంచినడత=గొప్పనడవడికను కైకొనన్ వలెన్=నేర్చుకొనవలయును, ఘనత=అదియే గొప్పతనము.

తా. ఆకులు చేతబట్టుకొని, పోకచెక్క నములుచు, సున్నమునకు బయలుదేరుట నవ్వబాటుసుమా. ఎంతైన, మంచి నేర్చుకొని ప్రవర్తించుట గొప్పతనము గాని, ధనము సంపాదించుట గాదు.

క. నేలఁ బ్రాలిన పత్రము
లోలిన్ జోడించి ముడుచు చుండిన నవియున్
బోలఁగ సున్నపుటాకులు
దూలించు దరిద్రదశలఁ దోఁగఁగుమారీ. 95

టీ. నేలన్=క్రింద, రాలిన=పడిన, పత్రములు=తమలపాకులు, ఓలిన్=క్రమముగా, జోడించి=కలిపి, పోలఁగ+సున్నపుటాకులు=ఆవిధముగనే, సున్నము పెట్టిన ఆకులును, ముడుచుచుండిన=నములుటకై ముడతబెట్టుచుండినచో, అవియున్=ఆతాంబూలములు, దరిద్రదశల=క్షుద్రగతులలో, దోఁగన్=ఊఁగునట్లు దూలించున్=పడవేయును.

తా. నేలరాలిన తమలపాకులున్ను, సున్నము పెట్టిన ఆకులును తాంబూలము వేయుటకు పనికిరావు. లోభిత్వముచే నుపయోగించిన దారిద్ర్యము వచ్చును.

క. ఇద్దరుగూడుచు నొకచో,
నొద్దిక మాటాడుచుండ నడిగియొదిగి, యా

యొద్దకుఁ జనకూడదు తన
పెద్దతనం బెల్ల నణఁగ • బెట్టుకుమారీ. 96

టీ. ఒకచోన్=ఎక్కడనైనను, గూడుచు=కలసి, ఇద్దరు=ఇరువురు, బుద్ధికిన్=ఇష్టముమీద, మాటాడుచుండ=రహస్యములు చెప్పుకొనుచుండ, నొదిగి ఒదిగి=మూలల నక్కినక్కి, ఆ యొద్దకు=ఆచోటికి, జనన్+కూడదు=పోవరాదు. (అట్లుపోవుట) తన, పెద్దతనం బెల్లన్=తనగౌరవమును, అణఁగన్+బెట్టున్=పోగొట్టును

తా. ఎవరైన రహస్యములు చెప్పుకొనుచుండ, చాటున నుండి వినరాదు. ఆవంకకే పోరాదు. అట్లు వినుటగాని పోవుట గాని గౌరవ భంగకరము.

క. తుడుపు దుమారమ్మును, చెరు
గుడు ధూళియు మేషరజముఁ • గూడ దెపుడుమైఁ
బడ, నెఱిగి తిరుగ నేర్చిన
పడతుక మర్యాద లెఱిఁగి • బ్రతుకుఁగుమారీ. 97

టీ. మెన్=శరీరముమీద, దుడుపు దుమారమ్మును=ఊడుచుచుండగా రేఁగుధూళియు, చెరుగుడుధూళియు=చెరుగుచుండగా వచ్చు దుమ్మును, మేషరజము గూడ=మేకలు నడచు చుండగా రేగుదుమ్మును, పడన్+కూడదు+ఎపుడు=ఎపుడుపడరాదు. (ఇవి) ఎఱిఁగి తిరుగ నేర్చిన పడతుక=తెలిసి సంచరింపఁజాలినస్త్రీమర్యాద లెఱిఁగి,బ్రతుకున్=అన్నిధర్మములను నిర్వర్తించుచుజీవించును.

తా. ఊడ్చుచుండగాను, చేటలతో చెరుగుచుండగాను, మేకల మంద నడచు చున్నప్పుడును రేగిన ధూళి దేహమున బడరాదు. ఇట్టిసంగతులు తెలిసిన యామెమర్యాద కాపాడుకొనఁ జాలును.

క. దీపంబుల నీడ, మానవ
రూపంబుల నీడ, శని • తరుల నీడ సుఖ
ట్వాపాదిత మగు నీడల,
నేపట్టున నిలువఁగూడ • దెప్పుడుఁగుమారీ. 98

టీ. దీపంబుల నీడను=దీప స్తంభములనీడను; మానవరూపంబులనీడ=నరుడు నిలువగా నేర్పడిననీడను, శనితరులనీడన్=తాండ్ర చెట్లనీడను, సుఖట్వాపాదితమగు నీడల=మంచ మంచము వలన నేర్పడిన నీడయందును, నేపట్టునన్+ఎప్పుడున్=ఏయవసరంబున నైనా, నిలువఁగూడదు=నిలచియుండరాదు.

తా. దీపముయొక్కయు, మానవదేహములయొక్కయు శని చెట్లయొక్కయు, మంచములవలన నేర్పడినట్టియు నీడను, ఎన్నడును నిలువఁగూడదు.

క. కొనగోళ్ళ వేళ్లు వెండ్రుక
లను జాఱెడునీళ్లు కుండలన్ • ముంతల వా
డిన వెన్క మిగులు నీళ్లను
జనదండ్రు దరిద్రమొందు • జగతిఁగుమారీ. 99

టీ. కొనగోళ్ల=గోళ్ల చివరనుండియు, వేళ్లు వెండ్రుకలను=వ్రేలాడు జుట్టు చివరనుండియు, జాఱెడునీళ్లు=జారిపడే జలమున్నూ, కుండలన్+ముంతలన్+వాడిన వెన్క+మిగులు+నీళ్లు=కుండలలోను, ముంతలలోను అడుగుననుండే జలమున్నూ, జగతి=లోకమున నట్టివారును, దరిద్రమొందు=పేదరికముగలుగును. (గావున) జనదండ్రు=(వాడుకొన) కూడదందురు.

తా. గోటిచివరనీళ్లు దేహమున బడకూడదు. వెండ్రుకల కొనలనుండి నీళ్లుజారి క్రింద పడకూడదు. కుండలు మొదలగు వాటిలో అడుగుననున్ననీళ్ళు వాడుకొన గూడదు. కానియెడల దరిద్రస్థితి గలుగును.

క. ధరబక్కికులుఁడు వేంకట
నరసింహకవీంద్రుఁడిట్టి ♦ నడతలు ధరపై
తెఱవల తెరువులటంచును
చిరతర సత్కీర్తి వెలయ ♦ జెప్పెఁగుమారీ. 100

టీ. ధరన్=లోకములో(నివాఁడును) బక్కికులుఁడు=బక్కివంశములోనివాఁడు, వేంకట నరసింహ కవీంద్రుఁడు=వేంకటనరసింహుఁడను గొప్పకవి, ఇట్టినడతలు=ఇటువంటి నడవడికలు, దరపై తెఱవలకు=భూమిలోని స్త్రీలకు, తెరువులటంచును=మంచిమార్గములని, చిరతరసత్కీర్తి=శాశ్వతమైన ప్రతిష్ఠ, వెలయన్=కలుగునట్లుగా, చెప్పె=(పద్యరూపమున) రచించెను.

తా. యశస్సే శాశ్వతమని యెంచిన బక్కి వేంకట నరసింహామను గొప్పకవి యీపద్యములలో, స్త్రీలు నడవవలసినట్టియు, వారు మంచిపేరు సంపాదింపజాలినట్టియు, ధర్మమార్గములు, హితముకొరకుపదేశించెను.

క. బాలికలీ శతకము శ్ర
ద్ధాళువులై చదువునెడల ♦ ధర్మగతులయం
దోలి జరింపగ బుద్ధియు
దేలఁగలుగదు సుకీర్తి ♦ యెసఁగఁగుమారీ. 101

టీ. బాలికలు, ఈశతకము నూరు పద్యములు గల పుస్తకమును, శ్రద్ధాళువులై=అత్యంతమైన యాసక్తితో, చదువనేడ=చదివిన, సుకీర్తి=మంచికీర్తి, యెసఁగ=గలుగునట్లు, ధర్మగతుల యందు=మంచి మార్గములయందు, ఓలిన్=సంతోషముతో, జరింపగ=నడచుటకు, బుద్ధి=మనస్సు, అదేలాగలుగదు=ఎందువలన పుట్టదు. (పుట్టితీరును)

తా. ఈ పుస్తకమును శ్రద్ధతో చదివిన పిల్లలకు కీర్తిగలిగించునట్లి, మంచినడవడిక యందాస పుట్టితీరును.

సంపూర్ణము.



శ్రీ లక్ష్మీనరసింహ ముద్రాక్షరశాల, బెజవాడ.

13717